వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శనివారం, ఏప్రిల్ 13, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

# 14న కరీంనగర్‌లో దీక్ష చేస్తాం: మంత్రి పొన్నం

## బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తాం.. 17 లోక్‌సభల్లోనూ దీక్షలు చేస్తాం



**హైదరాబాద్:** గత పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ ఈనెల 14న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దీక్ష చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల పరిధిలో దీక్షలు చేస్తామని మంత్రి తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఫిషర్‌మెన్ సెల్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి కోట శ్రీనివాస్‌లతో - 2వ పేజీలో

# మద్దతు ధరకు కొనాల్సిందే

## రైతులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించం
## తక్కువకు కొంటే మిల్లుల్ని బ్లాక్ లిస్టులో పెట్టండి
## వ్యాపారుల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేయండి
## ఎక్కడా తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు
## సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



### కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు

కృష్ణా బేసిన్లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని సీఎం అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ఇటీవల సిబ్బంది అత్యుత్సాహంతో ఒకచోట తాగునీటి సరఫరా నిలిచి పోయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కావాలని ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. అటువంటి ఉద్యోగులపై ఉదాసీనంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**హైదరాబాద్:** ధాన్యానికి కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. రైతులకు నష్టం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని, కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారుల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయాలని, మిల్లర్లకు కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి ఆ మిల్లులను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సీఎం శుక్రవారమిక్కడ సమీక్షించారు. కలెక్టర్లు తమ జిల్లాల పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా, కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియను రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, జిల్లాల్లో కలెక్టర్లు ఏ రోజుకారోజు సమీక్షించాలని చెప్పారు.

**గతేడాది కంటే ముందే..**

ధాన్యం కొనుగోళ్లు, తెరిచిన కొనుగోలు కేంద్రాలపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. 'శుక్రవారం నాటికి 6,808 కేంద్రాలు తెరిచాం. 1.51 లక్షల టన్నుల ధాన్యం కొన్నాం. గతేడాది ఇదే తేదీ నాటికి ఏర్పాటు చేసిన కేంద్రాలు 191. కొనుగోలు చేసిన ధాన్యం ఏమీలేదు' అని వివరించారు. ఈ సందర్భంగా చౌహాన్‌ని సీఎం అభినందించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ– ఎన్నికల సమయం కావడంతో కొన్నిచోట్ల రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తప్పుడు ఫిర్యాదులు, ఉద్దేశపూర్వక కథనాలు వస్తున్నాయని.. అటువంటి వాటిపై వెంటనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు.

**ఆరబెట్టాలని రైతులకు సూచన**

'ధాన్యంలో తేమ శాతం ఎక్కువుందని కొన్నిచోట్ల వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. మార్కెట్ యార్డులకు తెచ్చేముందే ధాన్యాన్ని ఆరబెట్టాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు సూచించారు. 'నేరుగా కల్లాల నుంచి వడ్లను మార్కెట్లకు తీసుకెళ్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకట్రెండు రోజులు ఆరబెట్టి మంచి రేటు పొందండి' అని ఉద్బోధించారు. ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, వడ్ల దొంగతనం జరగకుండా సీసీ కెమెరాలు పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వడగండ్ల వానలు వచ్చినా ఇబ్బంది లేకుండా అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ– మద్దతు ధర కంటే ఒక్క రూపాయి తక్కువకు ఎవరు కొనుగోలు చేసినా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. 'రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాల్లో ఇంకా ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలి' అని సూచించారు.

**సాగర్ డెడ్ స్టోరేజీ నుంచైనా హైదరాబాద్‌కు నీరు**

పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, పెరుగుతున్న ఎండల దృష్ట్యా రానున్న రెండు నెలలు మరింత కీలకమని అధికారుల్ని ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. 'గతేడాది కంటే అధికంగా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ ప్రజల అవసరాలకు సరిపోవట్లేదు. భూగర్భ జలమట్టం పడిపోవటంతో ప్రజలు కేవలం నల్లా నీటిపైనే ఆధారపడటంతో ఈ పరిస్థితి తలెత్తింది' అని వివరించారు. 'ఎక్కడైనా ఫిర్యాదు వస్తే అక్కడ తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో మిషన్ భగీరథ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్తు శాఖ అధికారులు తాగునీటి సరఫరాపై సమీక్ష జరపాలి. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటుకు వెళ్లి పరిశీలించాలి' అని సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు మరింత డిమాండ్ పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్‌కు తీసుకురావాలని.. అందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మరోవైపు సింగూర్ నుంచీ నీటి సరఫరాకు సన్నద్ధంగా ఉండాలన్నారు.

# డీపీఆర్ మార్చితే.. నిధులు నేనే తెస్తా


## పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై బీజేపీ నేత డీకే అరుణ
## సీఎంలా కాదు.. ఎంపీటీసీలా మాట్లాడుతున్నారని విమర్శ



**పాలమూరు:** పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీళ్లు తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి డీపీఆర్ మార్చితే.. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని మహ బూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ప్రకటించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఎన్నికల ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లాకు ఏం చేశాడో చెప్పాలని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ఒక ముఖ్యమంత్రిగా కాకుండా ఎంపీటీసీగానే మాట్లాడుతున్నారని విమర్శించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమ ణారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌పై ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ వైపు ఓటర్లు ఆసక్తి చూపారే తప్ప అది రేవంత్‌రెడ్డి గొప్పతనం ఏమాత్రం కాదన్నారు. ఆనాడు కేసీఆర్ కాంగ్రెస్ వాళ్లను కొనుగోలు చేస్తున్నాడని ఆరోపించిన రేవంత్ ఇప్పుడు ఇతర పార్టీల వారిని ఎందుకు చేర్చుకుంటున్నారో చెప్పాలన్నారు. సీఎం రేవంత్ ఇంకా జెడ్పీటీసీ స్థాయిలోనే ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇద్దరు సీఎం అభ్యర్థులపై తాను విజయం సాధించానంటే బీజేపీ కార్యకర్తల వల్లేనని చెప్పారు.

# గాంధీభవన్ వద్ద పొన్నం దీక్ష చేయాలి

## కాంగ్రెస్ మాట తప్పింది.. కేసీఆర్ పదేళ్లు ప్రజలను అరిగోస పెట్టిండు
## ప్రశ్నిస్తే నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు
## మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపై ఎంపీ బండి సంజయ్ ధ్వజం



**కథలాపూర్ (వేములవాడ/వేములవాడ అర్బన్):** వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసినందుకు గాంధీభవన్ వద్ద, కేసీఆర్ పదేళ్లు ప్రజలను అరిగోస పెట్టినందుకు మంత్రి పొన్నం తెలంగాణ భవన్ వద్ద దీక్ష చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ సవాల్ విసిరారు. శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో బండి సంజయ్ మాట్లాడారు. అంతకు ముందు రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం సంకెపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో శుక్రవారం రైతులను కలిసి వారు పడుతున్న కష్టాలు తెలుసుకున్నారు. ఇకనై నా కాంగ్రెస్ నాయకులు పనికిమాలిన మా టలు మానుకుని ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు.

**పొన్నం దీక్ష ఎందుకోసమో చెప్పాలి:** పొన్నం దీక్ష చేసేది కరోనా సమయంలో ప్రధాని మోదీ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చినందుకా? లేక కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి రూ. 12 వేల కోట్ల నిధులిచ్చినందుకా? లేదా కశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగం చేసినందుకా అని బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్‌లో కాంగ్రెస్‌కు ఎంపీ అభ్యర్థి కరువయ్యారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే తనపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సత్యనారాయణరావు, ప్రతాప రామకృష్ణ, వేములవాడ నియోజకవర్గ బాధ్యులు చెన్నమనేని వికాశ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏడాది చివర్లోనే!

## తొలుత జాప్యం.. తర్వాత ఎన్నికల కోడ్
## కొత్త ప్రభుత్వం ఏర్పడగానే దరఖాస్తుల స్వీకరణ
## 66 లక్షల దరఖాస్తులు వచ్చినట్టుగా నమోదు
## లబ్ధిదారుల గుర్తింపు చేపట్టకుండా పెండింగ్
## ప్రారంభించిన నాలుగు రోజులకే నియమావళి

**హైదరాబాద్:** ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుకు ప్రారంభమైనా.. వాటి నిర్మాణం మాత్రం ఇప్పట్లో మొదలయ్యే అవకాశం లేకుండా పోయింది. ఇళ్ల నిర్మాణం కోసం కనీసం మరో ఐదు నెలల పాటు వారు ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నా యి. ఆరు గ్యారంటీల్లో ఒకటిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 11న అట్టహాసంగా ప్రారంభించింది. భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించగా పలువురు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లో నే పథకాన్ని ప్రారంభించినట్టు మంత్రులు పలు సందర్భాల్లో పేర్కొన్నారు. సాధారణంగా ఇలాంటి పథకాలను లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వటమో, తొలి విడత ఆర్థిక సాయం కింద చెక్కు జారీ చేయడంతోనో ప్రారంభిస్తారు. కానీ ఇందిర మ్మ ఇళ్ల పథకాన్ని కేవలం ప్రారంభిస్తున్నట్టు పేర్కొ నటమే తప్ప ఇలాంటివేవీ లేకుండా, లబ్ధిదారుల ప్రస్తావనే లేకుండా సాగింది. వాస్తవానికి ఇప్పటివరకు లబ్ధిదారులను గుర్తించనేలేదు.

**దరఖాస్తులు స్వీకరించినా..:** ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ నెలలోనే ప్రజా పాలన పేరుతో పేదల నుంచి వివిధ పథకాల కోసం దరఖాస్తులను స్వీకరించింది. వీటిల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చినవే ఎక్కువగా ఉన్నాయి. 80 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా, - మిగతా 2వ పేజీలో

# వెంకట్రామిరెడ్డి సొమ్ము తరలింపు!

## ఎస్పైని ఏమార్చి రవాణా బాధ్యతల అప్పగింత
## రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో విస్మయకర అంశాలు
## తెరపైకి మరో విశ్రాంత ఎస్పీ



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టాస్క్‌ఫోర్స్ మాజీ ఓఎస్డీ రాధాకిషన్‌రావు విచారణలో కీలక అంశాలు బయటపడుతున్నాయి. రిమాండ్ రిపోర్టులో దర్యాప్తు అధికారులు పేర్కొన్న మరికొన్ని విషయాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో భారాసకు మద్దతుగా.. ఇతర పార్టీల నేతలకు సంబంధించిన డబ్బును పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్‌ను రాధాకిషన్‌రావు ఆయుధంగా వినియోగించినట్లు ఇప్పటికే పోలీసు విచారణలో వెల్లడైన సంగతి తెలిసిందే. భారాసకు అనుకూలంగా డబ్బు తరలించే వ్యవహారంలోనూ రాధాకిషన్‌రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల తాజా దర్యాప్తులో బయటపడింది. ఈ ప్రక్రియలో భారాస ఎమ్మెల్సీ, మాజీ ఐఏఎస్ వెంకట్రామిరెడ్డికి చెందిన సొమ్మును ఎక్కువగా తరలించినట్లు తేలింది. ఇందుకు సంబంధించిన కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టారు. డబ్బు రవాణాకు ఎస్కార్ట్‌గా వినియోగించుకున్న ఓ ఎస్సైకి రాధాకిషన్‌రావు తప్పుడు సమాచారమిచ్చి బురిడీ కొట్టించినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఎన్నికల సొమ్ము అని చెప్పకుండా అత్యవసర పరిస్థితుల కోసమంటూ.. నిఘా బృందాలకు చిక్కకుండా ఉండేందుకే ఇలా పోలీసు వాహనాల్లో డబ్బును తరలిస్తున్నామని, సహకరించాలని ఎస్సైని రాధాకిషన్‌రావు నమ్మించినట్లు వెల్లడైంది. రాధాకిషన్‌రావు డబ్బు తరలించేందుకు అప్పట్లో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీంలో పనిచేస్తున్న ఓ ఎస్సైని ఎంచుకున్నారు. ఆయనకు ప్రత్యేకంగా ప్రభుత్వ బొలేరో వాహనాన్ని సమకూర్చి అందులోనే పెద్దఎత్తున నగదును తరలించారు. భారాస ఎమ్మెల్సీ, విశ్రాంత ఐఏఎస్ వెంకట్రామిరెడ్డికి చెందిన డబ్బు తరలింపు వాహనాలకు రాధాకిషన్‌రావు ఆదేశాలతో ఎస్సై పలుమార్లు ఎస్కార్ట్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలోనే తెల్లాపూర్‌లోని రాజ్‌పుష్ప గ్రీన్‌డేల్ విల్లాస్‌లో వెంకట్రామిరెడ్డి ఇంటి సమీపంలో ఉండే శివచరణ్‌రెడ్డి అలియాస్ చరణ్‌ను కలవాలని - మిగతా 2వ పేజీలో

**8.5 తెలంగాణకు... 5.5 ఏపీకి టీఎంసీలు**

## కృష్ణాబోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో నిర్ణయం
## నీటి వినియోగంపై ఇరు రాష్ట్రాల మధ్య తీవ్ర వాదనలు
## తాగునీటి పేరుతో ఏపీ సాగుకు ఉపయోగిస్తోంది: తెలంగాణ
## కేటాయింపులకు మించి తెలంగాణ తీసుకుంటోంది: ఏపీ




**హైదరాబాద్:** తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ నుంచి తెలంగాణ 8.5 టీఎంసీలు, ఏపీ 5.5 టీఎంసీలు తీసుకునేందుకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ అంగీకరించింది. ఈ మేరకు కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. వాస్తవంగా ఏపీ 14 టీఎంసీలు, తెలంగాణ 10 టీఎంసీలు కావాలని డిమాండ్ చేయగా కమిటీ తిరస్కరించింది. హైదరాబాద్‌లోని బోర్డు కార్యాలయంలో బోర్డు మెంబర్ సెక్రటరీ డీఎం రాయిపురే, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్, ఏపీ జల వనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డిలతో కూడిన త్రిసభ్య కమిటీ శుక్రవారం సమావేశమైంది. రెండు గంటలకు పైగా జరిగిన సమావేశంలో తెలంగాణ, ఏపీ మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. గతేడాది అక్టోబరులో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో శ్రీశైలం, సాగర్‌ల నుంచి తెలంగాణకు 35 టీఎంసీలు, ఏపీకి 45 టీఎం సీలు కేటాయించిన నేపథ్యంలో ఈ కోటా నీటి వినియోగంపై పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి.

**తెలంగాణ అదనంగా తీసుకుందని ఏపీ ఆరోపణ**

అక్టోబరులో తెలంగాణకు కేటాయించిన కోటా కన్నా 11 టీఎంసీలు ఎక్కువగా ఆ రాష్ట్రం - మిగతా 2వ పేజీలో

# నేడు చేవెళ్లలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ

## లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలి సభ
## హాజరుకానున్న పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు
## హాజరుకానున్న పార్టీ అధినేత కేసీఆర్
## ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి సబిత తదితరులు
## కేసీఆర్ తదుపరి సభలు, యాత్రలపై త్వరలోనే స్పష్టత



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ కేంద్రంలో శనివారం తొలి బహిరంగ సభను నిర్వహిస్తోంది. ప్రజా ఆశీర్వాద సభ పేరిట నిర్వ హిస్తున్న ఈ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో శనివారం సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ తదితరులు శుక్రవారం పరిశీలించారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత నల్లగొండ, కరీంనగర్‌లలో బీఆర్ఎస్ బహిరంగ - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, ఏప్రిల్ 13, 2024

# గ్యారంటీలపై ప్రచారం చేయండి

## జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్:** గ్యారంటీ హామీల అమలుపై విస్తృతంగా ప్రచారం చేయాలని పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. శుక్రవారం తన నివాసంలో జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచారంపై ఆయన సమీక్ష జరిపారు. ఈ నియోజకవర్గం కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉంది. ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, నేతలు ఏనుగు రవీందర్‌రెడ్డి, లక్ష్మీకాంతరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని ప్రజలకు చెప్పాలని నేతలకు సీఎం సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎలా నడుస్తున్నాయని వాకబు చేశారు. రైతులకు మద్దతు ధర ఇప్పించేలా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని సీఎం చెప్పినట్లు సమాచారం. గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి ఎద్దడి ఉంటే సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున ప్రారంభించాలని, నేతలంతా ఐక్యంగా పనిచేయాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎక్కడ.. ఎలా ప్రచారం జరుగుతోందని నాయకులను అడిగి తెలుసుకున్నారు.



ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వారు ఆయనకు వివరించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ జ్వరం వల్ల సమావేశానికి రాలేదని నేతలు తెలిపారు.

# 14న కరీంనగర్‌లో దీక్ష చేస్తాం: మంత్రి పొన్నం

(మొదటి పేజీ తరువాయి)

కలిసి మంత్రి పొన్నం మాట్లాడారు. గత పదేళ్లలో తెలంగాణకు ఏమీ చేయకుండా విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెర వేర్చకుండా ఏ మొహం పెట్టు కుని బీజేపీ నేతలు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లడుగుతారని వారు ప్రశ్నించారు. దేశంలోని నవరత్నాల కంపెనీలను అమ్మే స్తున్న బీజేపీకి ఒక ఎజెండా లేదని, కేవలం రాము డుపేరిట అక్షింతలు, కుంకుమలను ప్రజలకిచ్చి ఓట్లడుగుతున్నారని మండిపడ్డారు. దళితులు, బీసీలు, మైనార్టీలకు బీజేపీ వ్యతిరేకమని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమంలో యువత బలిదానాలను బీజేపీ అవహేళన చేసిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రైతుల ఆత్మహత్య లకు బీజేపీనే కారణమని విమర్శించారు. కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థి ఎవరన్నది ఏఐసీసీ నిర్ణయిస్తుందని వెల్లడించారు.

# నేడు చేవెళ్లలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ

(మొదటి పేజీ తరువాయి)

సభలు నిర్వహించింది. అయితే ఈ రెండు సభలూ రైతాంగ సమస్యలపై ప్రభుత్వ తీరును ఎండగట్టడమే లక్ష్యంగా జరిగాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో బీఆర్ఎస్ తొలి సభ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఒక్కో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రెండు లేదా మూడు బహిరంగ సభలు నిర్వహించాలా.. లేక కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టాలా అనే అంశంపై ఇంకా కసరత్తు కొనసాగుతోంది. ఈ నెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో సుమారు 20 రోజుల పాటు కేసీఆర్ పాల్గొనే సభలు, బస్సు యాత్ర షెడ్యూలుపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముందని పార్టీ వర్గాలు చెపుతున్నాయి. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూలు, మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శుక్రవారం సోషల్ మీడియా సమన్వయ కర్తలను ప్రకటించారు. నాగర్‌కర్నూలు లోక్‌సభ స్థానానికి అభిలాశ్‌రావు రంగినేని, మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి ఆశప్రియ ముదిరాజ్ సమన్వయకర్తలుగా పనిచేస్తారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏడాది చివర్లోనే!

(మొదటి పేజీ తరువాయి)

వాటిల్లో గతంలోనే ఇందిరమ్మ ఇళ్లను పొందిన దాదాపు 14 లక్షల మందికి సంబంధించిన దరఖాస్తులు కూడా ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించారు. వెరసి 66 లక్షల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చినట్టుగా రికార్డు చేశారు. వాటిని స్క్రూటినీ చేసి ఇతర కారణాలతో అనర్హమైనవి ఉంటే తొలగించాల్సి ఉంది. ఆ తర్వాత అసలు దరఖాస్తులను పరిశీలించాల్సి ఉంది. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంది. ఈ కార్యక్రమాన్ని అప్పట్లో నిర్వహించకుండా పెండింగులో పెట్టారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో హడావుడిగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నాలుగు రోజులకే కోడ్ అమల్లోకి రావటంతో మొత్తం ప్రక్రియ నిలిచిపోయింది.

# 5 వరకు కవితకు సీబీఐ కస్టడీ



**ఢిల్లీ:** ఢిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితను ఈ నెల 15 వరకు సీబీఐ కస్టడీకి ఇస్తూ ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కావేరీ బవేజా ఉత్తర్వులిచ్చారు. ఢిల్లీ మద్యం విధానం ద్వారా ప్రయోజనం పొందడానికి కవిత ఆప్ నేతలకు రూ.100 కోట్ల ముడుపులు ముందుగానే చెల్లించి తర్వాత ఆ డబ్బు కోసం అరబిందో గ్రూప్‌నకు చెందిన శరత్‌చంద్రారెడ్డిపై ఒత్తిడి చేసినట్లు సీబీఐ అధికారులు శుక్రవారం ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కేసులో గురువారం తిహాడ్ జైల్లో కవితను అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు శుక్రవారం ఉదయం ఆమెను న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టి 5 రోజుల కస్టడీ కోరారు. "కవితను 2022 డిసెంబరు 11న హైదరాబాద్‌లో విచారించాం. దర్యాప్తులో భాగంగా వెలుగులోకి వచ్చిన సాక్ష్యాల ఆధారంగా ఆమెను మరింత సమగ్రంగా విచారించాల్సి ఉంది. పలువురి వాంగ్మూలాల ప్రకారం ఈకేసులో ప్రధాన కుట్రదారుల్లో ఆమె కూడా ఒకరని తేలింది. న్యాయస్థానం ఇచ్చిన అనుమతి మేరకు 6వ తేదీన తిహాడ్ జైల్లో విచారించాం. ఆమె సమాధానాలు దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలకు భిన్నంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమెను 5 రోజుల కస్టడీకి ఇవ్వాలి" అని సీబీఐ అధికారులు న్యాయమూర్తిని కోరారు.

**అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం: కవిత న్యాయవాది విక్రమ్‌చౌధరి**

కవిత అరెస్ట్ అన్యాయం, రాజ్యాంగ విరుద్ధమని ఆమె తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది విక్రమ్‌చౌధరి వాదనలు వివరించారు. "కవితకు వ్యతిరేకంగా ఉన్నట్లు చెబుతున్నసాక్ష్యాధారాలు ఏడాది కాలానికి ముందువి. ఆ అంశాలపై ఇప్పుడు అరెస్ట్ చేసి ప్రశ్నించాలని చెప్పడంలో అర్థం లేదు. ఆ సాక్ష్యాలకు, ప్రస్తుత అరెస్ట్‌కు ఎలాంటి సంబంధంలేదు. గతంలో అరెస్ట్ చేయడానికి సుముఖత చూపని సీబీఐ ఇప్పుడు అరెస్ట్ చేయడానికి కారణం లోక్‌సభ ఎన్నికలే. ప్రజాభిమానం ఉన్న నాయకురాలి కస్టడీని పొడిగించడం కోసం ఇప్పుడు అరెస్ట్ చేశారు. పార్టీలో కీలకంగా ఉన్న ఆమెను జైల్లోనే ఉంచడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఎన్నికల సమయం ఆమెకు చాలా కీలకం. అరెస్ట్ విషయంలో సీబీఐ నిబంధనలు పాటించలేదు. ఇలా చేయడం అధికార దుర్వినియోగం కిందికి వస్తుంది" అని న్యాయమూర్తికి వివరించారు.

**సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉన్నట్లు కనిపిస్తోంది: న్యాయమూర్తి**

"ఇప్పటివరకు దర్యాప్తు సంస్థ సేకరించిన మెటీరియల్, దర్యాప్తు అధికారి సమర్పించిన కేస్ డైరీ, ఆరోపిత కుట్రలో పలువురు నిందితుల పాత్ర, నేరం చేసిన విధానం, దాని తీరును చూసిన తర్వాత నిందితురాలిని సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ కేసులో కుట్రను పూర్తిగా వెలికితీయడానికి ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను, సాక్షులను నిందితురాలి ముందుంచి విచారించాల్సిన అవసరం గురించి దర్యాప్తు సంస్థ చెప్పింది. అందువల్ల ఆమెను ఈనెల 15వరకు సీబీఐ కస్టడీకిస్తున్నాం. సీబీఐ విజ్ఞప్తిని తోసిపుచ్చాలని కోరుతూ నిందితురాలు దాఖలుచేసిన దరఖాస్తును డిస్మిస్ చేస్తున్నా" అని న్యాయమూర్తి కావేరి బవేజా తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 'కస్టడీలో ఉన్న కవితను ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య అడ్వొకేట్ మోహిత్‌రావుతో అరగంట పాటు మాట్లాడటానికి అనుమతివ్వాలి. వారి మాటలను సీబీఐ అధికారులు వినకూడదు. అదే సమయంలో సోదరుడు కేటీఆర్, భర్త అనిల్, పీఏ శరత్‌తో 15 నిమిషాల పాటు మాట్లాడటానికి వీలు కల్పించాలి.

# వెంకట్రామిరెడ్డి సొమ్ము తరలింపు!

(మొదటి పేజీ తరువాయి)

రాధాకిషన్‌రావు ఎస్పైకి సూచించారు. అనంతరం శివచరణ్ రెడ్డి కొత్త ఐఫోన్‌ను, సిమ్‌కార్డును తీసుకొచ్చి ఎస్పైకి అప్పగించారు. నగదు తరలింపు వ్యవహారాల గురించి రాధాకిషన్ రావు ఆ ఫోన్‌కే కాల్ చేస్తూ.. ఎస్పైకి ఆదేశాలిచ్చేవారు.

**విశ్రాంత ఎస్పీకి సొమ్ము అప్పగింత:** రాధాకిషన్‌రావు సూచనతో ఎస్పై ఓ సందర్భంలో సికింద్రాబాద్‌లోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో విశ్రాంత ఎస్పీ దివ్యచరణ్‌రావును కలిశారు. ఆయన పంపించిన ఓ వ్యక్తితో కలిసి ఎస్పై రాణీగంజ్‌కు వెళ్లారు. అక్కడ రూ.కోటి తీసుకొని తిరిగి ఆసుపత్రికి వచ్చి దివ్యచరణ్‌రావుకు ఆ డబ్బును అప్పగించారు. మరోసారి అదే ఆసుపత్రి నుంచి దివ్యచరణ్‌రావు పంపించిన వ్యక్తితో కలిసి అఫ్జల్‌గంజ్ వెళ్లారు. అక్కడ రూ.కోటి తీసుకొని మలక్‌పేటలోని ఆసుపత్రిలో దివ్యచరణ్ రావుకు అప్పగించారు. మరోసారి శివచరణ్‌రెడ్డి సూచించిన ప్రాంతానికి ఎస్పై వెళ్లి అక్కడి నుంచి రూ.కోటి తీసుకొచ్చి తెల్లాపూర్‌లో అప్పగించారు. అక్టోబరు మూడో వారంలో రెండు, మూడు రోజుల వ్యవధిలో రెండుసార్లు రూ.కోటి చొప్పున తీసుకొచ్చి శివచరణ్‌కు అప్పగించారు.

**అనుమానం వచ్చినా ప్రశ్నించలేక..:** తరచూ డబ్బు తరలింపుపై ఎస్పైకి అనుమానం వచ్చినా, ఉన్నతాధికారి కావడంతో రాధాకిషన్‌రావును ప్రశ్నించలేకపోయారు. రాధాకిషన్‌రావును ఎన్నికల కమిషన్ తొలగించిన తర్వాత.. ఆయన భారాసకు అనుకూలంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఎస్పైకి అర్థమైంది. భారాస ఓటమి పాలైన అనంతరం డిసెంబరు 4న రాధాకిషన్‌రావు తన ఓఎస్డీ పదవికి రాజీనామా చేశారు. రహస్య కార్యకలాపాలు బహిర్గతం కాకుండా ఉండేందుకు తన రెండు సెల్‌ఫోన్లను ఫార్మాట్ చేశారు. ఆ ఫోన్లను తర్వాత దర్యాప్తు బృందం స్వాధీనం చేసుకొంది. వాటి నుంచి డేటాను తిరిగి పొందే (రిట్రీవ్) దిశగా ప్రయత్నిస్తున్నారు. వెంకట్రామిరెడ్డి తన బాల్యస్నేహితుడు కావడంతోనే ఎన్నికల వేళ ఆయన తరలించే సొమ్ముకు ఎస్పైని ఎస్కార్ట్‌గా పంపించినట్లు రాధాకిషన్‌రావు పోలీసు విచారణలో వెల్లడించారు.

# 8.5 తెలంగాణకు.. 5.5 ఏపీకి టీఎంసీలు

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించుకుందని ఏపీ ఆరోపించింది. ఇప్పుడు అదనంగా 10 టీఎంసీలు అడగడం సబబు కాదని పేర్కొంది. తాము కేటాయింపులకన్నా తక్కువే వినియోగించుకున్నామని, ఇంకా ఐదు టీఎంసీలు విడుదల చేయాల్సి ఉందని గుర్తుచేసింది. తెలంగాణ స్పందిస్తూ.."రాష్ట్ర పరిధిలో కృష్ణా పరీవాహకంలో ఎక్కువ జనాభా ఉంది. హైదరాబాద్ మహానగరంతోపాటు నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు బేసిన్ పరిధిలో ఉన్నాయి. వీటి పరిధిలో 2 కోట్ల జనాభా తాగునీటి అవసరాలు ముడిపడి ఉన్నాయి. ఏపీలో బేసిన్ పరిధిలోని 17 లక్షల జనాభాకే తాగునీరు అందాల్సి ఉందని" పేర్కొంది. సాగర్ జలాలను తాము తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకున్నామని తెలిపింది.

**చెరువుల్లోకి ఎత్తిపోయడంపై అభ్యంతరం:** ఏపీలో చెరువులన్నీ ఎండిపోయాయని, రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన నీటి ఎద్దడి ఉందని, ఈ కారణంగా పంటలకు విరామం ప్రకటించామని ఆ రాష్ట్రం పేర్కొంది. పులిచింతల కింద ఇబ్బందులు ఉన్నాయని, ఆ జలాశయానికి నీటిని విడుదల చేయాలని కోరింది. సాగర్ నుంచి విడుదల చేసిన నీటిని కాలువలపై మోటార్లు పెట్టి చెరువుల్లోకి ఎత్తిపోసుకుంటున్నామని, ఆ నీటినీ తాగు అవసరాలకే వినియోగించుకున్నామంది. తెలంగాణ స్పందిస్తూ.. సాగర్ నుంచి పాలేరు జలాశయానికి నీటిని విడుదల చేసిన సందర్భంలో కాలువ పొడవునా పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశామని, మోటార్లతో తోడటం.. చెరువులు నింపడం వంటివి జరక్కుండా చూశామని స్పష్టంచేసింది. ఏపీ మాత్రం కాలువల్లోని నీటిని చెరువుల్లోకి ఎత్తిపోస్తోందని ఆరోపించింది. నీటి ఎద్దడి కారణంగా రాష్ట్రంలో పంటలకు విరామం ప్రకటించామని, అదే తరుణంలో తాగునీటి అవసరాల పేరుతో ఆంధ్రప్రదేశ్ ఈ ఏడాది 200 టీఎంసీలను తరలించిందని, ఆ నీటిని సాగుకు వినియోగిస్తోందని వాదించింది. పులిచింతల నుంచి ఈ ఏడాది 57 టీఎంసీల మేర ఏపీ వినియోగించిందని, మళ్లీ ఇప్పుడు నీళ్లు అడుగుతోందని ఆక్షేపించింది.

**వినియోగం లెక్కలపై పట్టు..:** ప్రస్తుతం ఏపీ 14 టీఎంసీలు, తెలంగాణ 10 టీఎంసీలు అడుగుతున్నందున శ్రీశైలం నుంచి దిగువకు నీటిని వదులుదామని బోర్డు సభ్యుడు శంఖ్వా ప్రతిపాదించారు. ఈ సందర్భంగా తెలంగాణ తమ కోటా కన్నా ఎక్కువగానే వినియోగించుకుందని ఆయన పేర్కొనగా.. తెలంగాణ అభ్యంతరం తెలిపింది. జూన్ నుంచి రెండు రాష్ట్రాల కృష్ణా జలాల వినియోగం లెక్కలు తీస్తే ఏ రాష్ట్రం లెక్కకు మించి వినియోగించుకుందో స్పష్టత వస్తుందని సూచించింది. బోర్డు ఆ రాష్ట్రంలో నీటి వినియోగంపై పరిశీలన చేయాలని కోరింది. తెలంగాణకు ప్రత్యేకంగా రిజర్వాయర్లు లేని కారణంగా గతేడాది క్యారీ ఓవర్ కింద ఉన్న 18.7 టీఎంసీలు ఉమ్మడి జలాశయాల్లోనే ఉండిపోయాయని, ఏపీ మాత్రం పెన్నా బేసిన్‌కు తరలించి నిల్వ చేసుకుందని ఆరోపించింది.

**500 అడుగుల నుంచి తీసుకునేందుకు నిర్ణయం:** తాగునీటి అవసరాల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకో వాలంటూ ఇరు రాష్ట్రాలకు ఈ సందర్భంగా బోర్డు సూచించింది. సాగర్ నుంచి గరిష్ఠంగా నీటిని తోడుకునే స్థాయి (ఎండీడీఎల్) 510 అడుగులు కాగా, 500 అడుగుల స్థాయి నుంచి నీటిని తీసుకోవాలని నిర్ణయించింది. 'ప్రస్తుతం జలాశయంలో 510.53 అడుగుల వద్ద 132.86 టీఎంసీలు ఉన్నాయి. 500 అడుగులకుపైన 17.55 టీఎంసీలు అందు బాటులో ఉండనున్నాయి. మే నెల వరకు రెండు రాష్ట్రాల అవసరాలకు 14 టీఎంసీలను వినియోగించు కోవాలి. మిగులు 3.55 టీఎంసీలను భవిష్యత్ అవసరాలకు మినహాయించాలి' అని నిర్దేశించింది. మొత్తంగా శ్రీశైలం నుంచి నీటిని దిగువకు వదలకూడదని త్రిసభ్య కమిటీ ఏకాభిప్రా యానికి వచ్చింది. మే నెలలో మరోమారు సమావేశం..




# 20వ తేదీ తర్వాతే తెలంగాణ ఇంటర్ ఫలితాలు

## ఇప్పటికే మూల్యాంకనం పూర్తి

**హైదరాబాద్:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు ఈ నెల 20 తర్వాత విడుదల కానున్నాయి. ఇప్పటికే మూల్యాంకనం పూర్తి కాగా.. నమోదైన మార్కుల పరిశీలన జరుగుతోంది. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఫలితాలను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయి. పరీక్షలు జరుగుతుండగానే మార్చి 10 నుంచి మూల్యాంకన ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకన ప్రక్రియను నిర్వహించి ఈ నెల 10న పూర్తి చేశారు. మార్కుల నమోదుతో పాటు ఎలాంటి సాంకేతికపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒకేసారి ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఈసీ నుంచి అనుమతి తీసుకోనున్నట్లు సమాచారం.


# పసిడి పరుగులు.. వెండి మెరుపులు

## 10 గ్రాముల బంగారం రూ.75,000.. రూ.85,500కు చేరిన కిలో వెండి

**హైదరాబాద్:** బంగారం, వెండి ధరల పరుగు ఆగడం లేదు. అంతర్జాతీయ విపణిలో ఈ లోహాల్లోకి పెట్టుబడులు అధికంగా వస్తుండటమే ఈ పరిస్థితికి కారణం. హైదరాబాద్ బులియన్ విపణిలో శుక్రవారం రాత్రి 11.30 గంటల సమయానికి 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్ల) బంగారం ధర రూ.74,910 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఒకదశలో రూ.76,200కు చేరింది. ఈ లెక్కన ఆభరణాల తయారీకి వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర కూడా రూ.68,600పైనే ఉంటుంది. కిలో వెండి కూడా రూ.85,500 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో ఇది కూడా రూ.87,100కు చేరింది. అంతర్జాతీయ కమొడిటీ ట్రేడింగ్‌లో ఔన్సు (31.10 గ్రాముల) బంగారం ధర 2,429 డాలర్లకు వెళ్లినా, మళ్లీ 2,356 డాలర్లకు దిగివచ్చింది. అందుకను గుణంగానే దేశీయ విపణిలోనూ ఈ లోహాల ధరలు కదలాడుతున్నాయి.

# రేవంత్ మైక్ వీరుడు

- కేంద్రంలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ రాదు
- బీజేపీ, కాంగ్రెస్ బయట పడే పరిస్థితి లేదు
- 10 -12 ఎంపీ సీట్లు గెలిస్తే మనమే చక్రం తిప్పొచ్చు
- మగాడివైతే హామీలు అమలు చేయాలని సవాల్..
- మేం తెచ్చిన కంపెనీలన్నీ వెళ్లిపోతున్నాయి
- రియల్ ఎస్టేట్ పడిపోయింది
- యాదాద్రిని రాజకీయాల కోసం వాడుకోలేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు



**ఇబ్రహీంపట్నం రూరల్:** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు బయటపడే పరిస్థితి లేదని, కేంద్రంలో ఆ రెండు పార్టీలకు స్పష్టమైన మెజార్టీ రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అంచనా వేశారు. మన తెలంగాణ నుంచి బీఆర్ఎస్‌కు 10నుంచి 12 ఎంపీ సీట్లు వస్తే మనమే చక్రం తిప్పొచ్చని ఆయన వ్యాఖ్యానించారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్‌లో నిర్వహించిన పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సీఎం గుంపు మేస్త్రీ అని.. పీఎం తాపీ మేస్త్రీ అని.. వీరిద్దరూ కలిసి బీఆర్ఎస్‌ను ఖతం చేసేందుకు చూస్తున్నారనీ, కానీ అది వారి తరం కాదన్నారు. డిసెంబర్ 9న సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానని చెప్పిన రేవంత్ ఆలస్యమైతే కుర్చీ పోతుందనే భయంతో రెండు రోజులు ముందుగానే ప్రమాణ స్వీకారం చేశాడన్నారు. ఎప్పుడూ.. మగాడివైతే నాపై గెలువు అనే సీఎంను తన మాటల్లోనే అడుగుతున్నానని.. మగాడివైతే రైతులకు ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, మగాడివైతే ఆడబిడ్డలకు రూ.2,500 ఇచ్చాకే ఓటు అడగాలని, మగాడివైతే ముసలోళ్లకు రూ.4 వేలు ఇచ్చి మాట్లాడాలని, మగాడివైతే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ మైక్ వీరుడేనని ఎద్దేవా చేశారు.

**పూలే, అంబేద్కర్ వారసుడు కేసీఆరే..:** పూలే, అంబేద్కర్‌కు నిజమైన వారసుడు కేసీఆర్ మాత్రమేనని కేటీఆర్ అన్నారు. పూలే చెప్పినట్లు విద్యతోనే వికాసం వస్తుందని నమ్మి ఒకేసారి 1,008 గురుకుల పాఠశాలలు పెట్టి ఒక్కో విద్యార్థిపై ఏటా రూ.లక్షా ఇరవై వేలు ఖర్చు పెట్టింది ఆయననేనని గుర్తు చేశారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, అంబేద్కర్ సచివాలయం, దళితబంధు కేసీఆర్‌కే సాధ్యమయ్యాయన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ప్రస్తుతం జరుగుతున్న ఎంపీ ఎన్నికల్లో యాభై శాతానికి పైగా సీట్లను బీసీలకు ఇచ్చిన ఘనత అధినేత కేసీఆర్‌దేనని కొనియాడారు. రాముడు అందరివాడని, ఆయన పేరుతో రాజకీయాలు సరికాదని బీజేపీకి కేటీఆర్ హితవు పలికారు. తాము కూడా యాదాద్రిని అద్భుతంగా అభివృద్ధి చేశామని, కానీ ఏనాడూ రాజకీయం కోసం వాడుకోలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎంపీ అభ్యర్థి మల్లేశ్, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం పాల్గొన్నారు. ప్రపంచ దిగ్గజ కంపెనీ ఫాక్స్‌కాన్, రూ.3,500 కోట్లతో మరో కంపెనీ కేన్స్‌ను తీసుకొస్తే కొత్త ప్రభుత్వం రావడంతో గుజరాత్‌కు తరలిపోయాయని ఆరోపించారు. ఎక్కడా లేని విధంగా ఫార్మాసిటీ ఏర్పాటుకు భూమి కేటాయించి, వసతులు కల్పించామని, దాన్ని నడుపుకొనే చేతకాని అసమర్థ నాయకులు కాంగ్రెస్ వాళ్లని మండిపడ్డారు. పరిశ్రమలు వస్తే రియల్ ఎస్టేట్ వస్తుందన్న అవగాహన కూడా ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు.

**రియల్ ఎస్టేట్ పడిపోయింది**

రియల్ ఎస్టేట్ అంటే రేవంత్‌రెడ్డి అని చెప్పాడని.. ఇప్పుడు రంగారెడ్డి, ఇబ్రహీంపట్నంలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఎట్లుందని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వానికి తెలివి లేక రియల్ ఎస్టేట్ పడిపోయిందని విమర్శించారు.

# చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

**రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తల బలం పటిష్టం**

**దేశంలో బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**

**కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**

**నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందిస్తాం**

**బిజెపికి, బీఆర్ఎస్ కు సరైన గుణపాఠం**

**మహేశ్వరం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**

**నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటా**

**చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్12(వాయిస్ టుడే) చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లోని, మహేశ్వరం నియోజకవర్గ బూత్ లెవల్ కార్యకర్తల సమావేశం ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు, వేం నరేందర్ రెడ్డి, మహేశ్వరం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం నుంచి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థికి భారీ మెజార్టీ అందిస్తామని గంటపృదంగా తెలుపండి. వచ్చే ఎన్నికల్లో బిజెపికి, బీఆర్ఎస్ కు సరైన గుణపాఠం తెలుపుతామని అన్నారు.

వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని, మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు భారీ మెజారిటీతో చేవెళ్ల పార్లమెంట్ గెలుపులో భాగస్వామ్యం అవ్వాలని ఆయన కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో మనకు ఎమ్మెల్యే లేని కారణంగా, ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపిస్తేనే కేంద్ర నిధుల నుండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎంపీ ఎన్నికల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాలలో గెలవడం జరుగుతుందని అన్నారు. ఎంపి అభ్యర్థిని గెలిపించుకుంటే మనకు అండగా ఉంటారని తెలిపారు. బూతు కమిటీలే ఇందిరమ్మ కమిటీలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. సంక్షేమ పథకాలు వారి ద్వారానే ప్రజలలోకి తీసుకెళ్లడం జరుగుతుందని, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్త తమ తమ గ్రామాలోకి వెళ్లి, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరంగా తెలియపరచాలని కోరారు. బీజేపీ పార్టీ మతం, కులం పేరు చెప్పుకొని ఎన్నికల్లో ప్రజలను రెచ్చగోడుతుందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి దేవుడి పేరు మీద రాజకీయాలు చేస్తున్నారని, బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, ఒక్క ఎంపీ సీట్లు కూడా గెలవలేని పరిస్థితిలో ఉందని అన్నారు. కుటుంబ పాలనతో రాష్ట్ర ప్రజలు విస్తు పోయారని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మోసాలు, స్కాములు, స్కీములు, ప్రశ్నిస్తే కేసులు ఇవి తప్ప రాష్ట్రానికి, ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న కార్యకర్తల బలం ఏ పార్టీకి లేదని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలియజేసారు.

చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాకు పార్టీలో సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. చేవెళ్ల ఎంపీగా ప్రజలకు అందుబాటులో, ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు బూతు లెవెల్ కార్యక్రమానికి హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించి, వాళ్లకు చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకొని, ప్రజల సమస్యలు ఇంకా ఏమైనా ఉంటే తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని తెలియజేయాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మహిళలు అండగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాష్ట్రంలో సముచిత స్థానం కల్పిస్తుందని, మహిళలకు ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం 500 కే గ్యాస్ సిలిండర్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక స్థానాలు గెలువబోతున్నామని తెలిపారు.

గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి మోదీ యువతకు సంవత్సరనికి రెండు కోట్ల ఉద్యోగులు కల్పిస్తామని యువతను మోసం చేశారు. ప్రతి పేదవానికి అకౌంట్లోకి 15 లక్షల రూపాయలు జమ చేస్తామని యాది మరిచిందన్నారు. బడా బాబులకు, పెద్ద పెద్ద కార్పోరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం గులాంగిరి చేస్తుందని ఎద్దేవా చేశారు. బిజెపి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మళ్ళీ ఇప్పుడు ఎన్నికలలో ప్రజలను మభ్యపెట్టి, మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు బిజెపిని నమ్మి మోసపోవద్దని, ప్రజా పాలన, ప్రజలకు అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ ఎంపీలను అధిక సంఖ్యలో గెలిపించి, దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడాలని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. 111జీవోలో ఉన్న మండలాల ప్రజలు, ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమయంలో నేను ఎంపీగా ఉండి 111జీవోను ఎత్తివేయడం జరిగిందని, ఇప్పుడు ఆ గ్రామాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ అనిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ కమిటీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చందానగర్ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు

శేరిలింగంపల్లి : ఏప్రిల్ 12(వాయిస్ టుడే) శుక్రవారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుంచి యువ నాయకులు కట్టా శేఖర్ రెడ్డి సుమారు 300మంది యువతతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి శేరిలింగంపల్లి అబ్జర్వర్,టూరిజాం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కట్టా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజ నాయకుడి వెంటా నడిచేందుకు ఈరోజు నిర్ణయం తీసుకున్నామని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలో ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ అందించడం జరుగుతుందని అన్నారు,కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్ గారు జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,జనరల్ సెక్రటరీ కృష్ణ ముదిరాజ్,నాయకులు మహిపల్ యాదవ్,సునీత ప్రభాకర్ రెడ్డి,మనెపల్లి సాంబశివరావు,డీసీసీ ఉపాధ్యక్షులు బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ కోమరగొని సురేష్ గౌడ్,కావూరి ప్రసాద్,యాదయ్య గౌడ్,హరి కిషన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్ పాల్గొన్నారు.

## నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

**నేరేడ్కో ప్రెసిడెంట్ మేకల విజయసాయి.**

**కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుంది**

**నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




కూకట్‌పల్లి, ఏప్రిల్ 12(వాయిస్ టుడే) నేరేడ్కో తెలంగాణ కొత్త కార్యవర్గ సమావేశం బంజారాహిల్స్ లోని నేరేడ్కో కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు మేకల విజయసాయి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి కొప్పుల, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కాళీ ప్రసాద్, లయన్ డా. వై.కిరణ్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వరరావు, డబ్ల్యూ.జెడ్.బి.ఏ జనరల్ సెక్రటరీ కే.వి.ప్రసాదరావు లు మరియు కొత్త కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్ గా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఫౌండర్, అడ్వైసర్ సత్యం శ్రీరంగం అనే నన్ను నియమించినందుకు నేను చాలా సంతోషిస్తున్నానని, ఇది నాకు గొప్ప గౌరవమని అన్నారు. నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారులకు అండగా ఉంటుందని అన్నారు. ధరణి వల్ల నిర్మాణదారులు ఇబ్బంది పడుతున్నారని, ఆ ధరణి సమస్యలు నాలా సమస్యలు పరిష్కరించే విధంగా, నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ కుటుంబాన్ని తీహార్ జైలులో పెట్టాలి

**అక్రమంగా ఆర్జించిన సొమ్ముని వసూలు చేసి కేంద్ర /రాష్ట్ర లా ఖజానాకు జమచేయాలి**

**హైకోర్టు న్యాయవాది, బీసీ లీగల్ సెల్ నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి**



సికింద్రాబాద్ ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): అక్రమ సంపాదన వ్యాపారం కోసం లక్ష లు కోట్ల రూపాయలు నిధులు అక్రమంగా ఆర్జించిన కేసీఆర్ కేటీఆర్ కుటుంబం తీహార్ జైలులో పెట్టి 10 లక్షల కోట్ల రూపాయలు రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వసూలు చేసి కేంద్ర /రాష్ట్ర ఖజానాకు జమ చేయాలని కోరుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్, హై కోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరా దే లకి వినతి పత్రాలు పంపి నట్లు హైకోర్టు సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన గత 10 సం.రాల కాలం లో ఎన్నో అవినీతి అక్రమాలకు పాల్పడి, హైకోర్టు సుప్రీం కోర్టు న్యాయ వాదు ల పైన, జర్నలిస్ట్ లు తీన్మార్ మల్లన్న, రఘు ల పైన వారి కుటుంబ సభ్యుల పైన తప్పుడు కేసులు నమోదు చేసి వేధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హైకోర్ట్ న్యాయ వాదుల చావుకి కారణం అయిన కేసీఆర్, లిక్కర్ మాఫియా కేసు లో తీహార్ సెంట్రల్ జైలు లో ఇడి, సిబిఐ ల విచారణ ఎదుర్కొంటున్న కెసిఆర్ ముద్దుల కూతురు కవిత. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీస్ డిపార్ట్మెంట్ ను వాడుకుని, పోలీస్ అధికారుల జైలు పాలు అవ్వదానికి కారణమైన కెసిఆర్ కేటీఆర్ లను. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రాజకీయ నాయకుల వ్యక్తి గత విషయాలు తెలుసు కుని, సినీ తారల వ్యక్తిగత విషయాలు, జీవిత రహస్యాలు ఫోన్ టాపింగ్ ద్వారా కనిపెట్టి వారిని ఇబ్బంది పెట్టి, ఇతర వ్యాపారులు రియల్ ఎస్టేట్ బిజినెస్ వారి సమాచారం తెలుసుకుని బ్లాక్ మెయిల్, సెటిల్ మెంట్ దందాలు, బలవంతంగా సంతకాలు చేయించి, అమాయకుల ఆస్తులు భూములు చెరువులు కుంటలు దోచుకుని వేలాది కోట్ల రూపాయల నిధులు అక్రమ సంపాదన చేసిన కేసీఆర్, కేటీఆర్ కుటుంబం తీహార్ జైలులో, చంచల గూడ జైలులో పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారనీ. ఈ దేశ రక్షణ కోసం కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టి వారి నుండి కోట్ల రూపాయలు రెవెన్యూ రికవరీ చట్టం కింద రికవరీ చేసి రాష్ట్ర ఖజానాకు జమ చేయాలని కోరుతున్నట్లు హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఇండియన్ రైల్వేస్ ఐ ఆర్ఎఫ్ఎం డైరెక్టర్ జనరల్ గా అపర్ణ గార్గ్




సికింద్రాబాద్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ (ఐ.ఆర్.ఎఫ్.ఎమ్) డైరెక్టర్ జనరల్‌గా అపర్ణ గార్గ్ బాధ్యతలు చేపట్టారు. సివిల్ సర్వీసెస్ 1987 బ్యాచ్కు చెందిన అపర్ణ గార్గ్ ఇండియన్ రైల్వేస్ అకౌంట్స్ లో మొదటగా సర్వీస్ అధికారిణి గా బాధ్యతలు చేపట్టారు. బెంగళూరు లోని రైల్ వీల్ ఫ్యాక్టరీకి ప్రధాన ఆర్థిక సలహాదారుగా, మైసూర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్‌గా మరియు దక్షిణ రైల్వే, పశ్చిమ రైల్వే, నైరుతి రైల్వేలలో 35 సంవత్సరాల పాటు రైల్వేలో వివిధ హోదాల్లో పనిచేశారు. చెవెనింగ్ ఫెలో మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్శిటీ ఆఫ్ లీడ్స్ నుండి ట్రాన్స్‌పోర్ట్ ఎకనామిక్స్‌లో అడ్వాన్స్‌డ్ మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. దీనితోపాటు ఆమె మిలన్లోని బోకోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సింగపూర్లోని ఐ.ఎన్.ఎస్.ఇ.ఏ.డి మరియు హైదరాబాద్లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో కూడా శిక్షణ పొందారు.



## సీసా వెంకటేష్ గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 12 బోడుప్పల్ : శుక్రవారం పుట్టినరోజు జరుపుకున్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎనిమిదో డివిజన్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, మరియు 3 వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ,21వ డివిజన్ కార్పొరేటర్ సుమన్ నాయక్, 9వ డివిజన్ కార్పొరేటర్ లావణ్య శేఖరరెడ్డి, మరియు పబ్బు సత్యనారాయణ తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

**ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు**

శేరిలింగంపల్లి : ఏప్రిల్ 12(వాయిస్ టుడే) రానున్న చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శుక్రవారం రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ లో ప్రచారం లో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్,టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్,ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు.

డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలకు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.తెలంగాణ రాష్ట్రం మన సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.



## పట్నం రెనిష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 12(వాయిస్ టుడే) శుక్రవారం రోజు మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ కుమారుడు రెనిష్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వారి నివాసంలో శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, టీపీసీసీ మాజీ కార్యదర్శి దండుగుల యాదగిరి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మల్లికార్జున్ యాదవ్, మేకల రమేష్, కుక్కల రమేష్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు జోజమ్మ, మారుతీ, కృష్ణవేణి, రజిత, జ్యోతి, విజయ లక్ష్మి, రాధా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏసీపి, కేపివి రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఇబ్రహీంపట్నం పోలీసులు

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్12(వాయిస్ టుడే) రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఏసీపి, కేపివి రాజు ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఇబ్రహీంపట్నం పోలీసులు. శుక్రవారం సాయంత్రం రాయపోలు, ముక్కునూరు, దండుమైలారం, గ్రామాలలో, రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్నా వేల, సీఐ సత్యనారాయణ, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మైబెల్లి, నాగరాజు, కృష్ణారెడ్డి, ఏఎస్ఐ రత్నయ్య, జలంధర్, కానిస్టేబుల్, సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.




## స్వచ్ఛత పేరుతో నాసిరకం పాలు తెల్లటి వన్నీ పాలు కాదు

### వాటినితాగితే అనారోగ్యమే: రామగిరి హరిబాబు

సికింద్రాబాద్, ఏప్రిల్12 (వాయిస్ టుడే ప్రతినిధి): తెల్లటివన్నీ పాలు కాదని వాటిని కొనుగోలు చేసి నష్టపోవద్దని వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు సూచించారు. నగరంలో స్వచ్ఛత పేరుతో నాచిరకం పాలు అమ్ముతూ వినియోగదారులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తార్నాక నాగార్జున నగర్ కాలనీలో రైతన్న పాల కేంద్రం వద్ద సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మాచపల్లి సంతోష్ నేతృతంలో వినియోగదారులకు కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సంస్థ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రామగిరి హరిబాబు మాట్లాడుతూ తార్నాకలోని రైతన్న పాలకేంద్రం నిర్వాహకులు ప్యూర్ బఫెలో మిల్క్ అని అమ్ముతూ వినియోగదారులను మోసం చేస్తున్న తీరును గమనించామని తెలిపారు. పాలా కేంద్రంలో తీసుకున్న పాలపై వచ్చినటువంటి కంప్లైంట్ మేరకు శాంపిల్స్ సేకరించి టెస్టింగ్గ్ పంపగా ఆ పాలు నాసిరకమని ఫుడ్ సేఫ్టీ లాబరేటరీ అనాలిస్ట్ రిపోర్టు ఇచ్చారని చెప్పారు. దీనితో నాగార్జున నగర్ కాలనీ అసోసియేషన్ తో కలిసి వినియోగదారులకు ప్యూర్ బఫెలో మిల్క్ పేరుతో వీరు చేస్తున్న మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. పాలు చిన్నపిల్లల నుండి పెద్దవాళ్లు వృద్ధుల వరకు రెగ్యులర్గా తాగుతారని అలాంటప్పుడు నాసిరకం పాలు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. పాలతో మజ్జిగ పెరుగు వెన్న నెయ్యి స్వీట్స్ లాంటివి ఎన్నో పదార్థాలు తయారవుతాయని పాలలో కల్తీ జరుగుతే చాలా నష్టం జరిగి అనారోగ్యం ఫాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. పాల కల్తీ ఎక్కడ జరిగిన ఎక్కడ కనబడ్డ వినియోగదారుల హక్కుల సంస్థ దాన్ని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారుల హక్కులను కాపాడడానికి అనుక్షణం రోడ్డు ఎక్కడానికి సంస్థ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడపర్తి శివకుమార్, వల్లాల రవి, రాష్ట్ర సెక్రటరీలు దుర్గ ప్రసాద్, రాజేష్, ఆకుల కవి లత, టి రమేష్, దేవా, సంజయ్, శంకర్, బాల, అనిల్ కుమార్, ప్రవీణ్ తోపాటు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఆర్కోట్ విజయకుమార్



సికింద్రాబాద్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని బిజెపి పార్టీ మెట్టుగూడ డివిజన్ జనరల్ సెక్రెటరీ ఆర్కోట్ విజయకుమార్ సూచించారు. నగరంలో ఓటు శాతం తక్కువ నమోదు అవుతుందని, యువత దీనిపై దృష్టి సారించాలన్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో సబితావిజయ్ కుమార్ అధ్వర్యంలో రెండు రోజులు ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. దీంతోపాటు ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆక్యుపంచర్ వైద్య శిబిరం తో పాటు ఓటర్ నమోదుకు అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం హీలర్ సబితా విజయ్ మాట్లాడుతూ ఎలాంటి మందుల వాడకం, సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ఆక్యుపంచర్ చికిత్స పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కే కృష్ణా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు నాగేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న చలో చేవెళ్ల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి



### ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి బీఏప్రిల్ 12(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పొరేటర్లకు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు, అధ్యక్షులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వార్డ్ సభ్యులు, ఏరియా కమిటీ ప్రతినిధులకు, ఉద్యమకారు లకు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయభిలాషులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తెలంగాణా సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఈ నెల 13న కెసిఆర్ 13న ఆధ్వర్యంలో చేవెళ్ల లో జరిగే భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయగలరని బహిరంగ సభ ను విజయవంతం చేయాలని ఆరెకపూడి గాంధీ పిలుపు నిచ్చారు.




## బీజేపీ పార్టీ కన్వీనర్, కో కన్వీనర్లకు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శుభాకాంక్షలు

కూకట్ పల్లిబీఏప్రిల్ 12(వాయిస్ టుడే) మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కన్వీనర్ గా మల్లారెడ్డి, కో - కన్వీనర్లు గా పద్మయ్య, ప్రసన్న కుమారీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార రథాలు

**కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలి**

**6 గ్యారంటీల అమలుపై ప్రజల్లో చర్చ జరగాలి**

**కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్**

**నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లిబీఏప్రిల్ 12(వాయిస్ టుడే) కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారానికి నిర్వహించే ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రాష్ట్రానికి ఎనలేని సేవలందించాన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపులేఖలు మారిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెంట్లో అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాపరెడ్డి, కోప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్ ,అరవింద్ రెడ్డి, చున్ను పాష, తోచర్ ,గంధం రాజు, అనిల్ రెడ్డి ,ప్రసన్న కుమార్, నరసింహ, లక్ష్మణ్, రజిత, జోజమ్మ, పాల్గొన్నారు.



## డా. బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జయప్రదం చేయండి

### తెలంగాణ దళిత సంక్షేమ సంఘం

కూకట్‌పల్లి , ఏప్రిల్ 12(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో నిర్వహించనున్న డా. బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల్లా రాము పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ భవన్ లో అధ్యక్షులు అధిముల్లా రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో అంబేద్కర్ జన్మదినం పురస్కరించుకొని జయంతి వేడుకలను జయప్రదం చేయవలసిందిగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ, నవభారత నిర్మాత, ప్రపంచ మేధావి, భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగా న్ని రచించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందనన్నారు. రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో ప్రముఖ పాత్ర వ్యవహరించి భారతదేశ పరిపాలన దశాదిశా నిర్ణయించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. పంచాయతీ స్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు పరిపాలన ఏవిధంగాలని, అన్ని రకాల చట్టాలను రాజ్యాంగం లో పొందుపరిచాడని, భారత రాజ్యాంగం భారత పరిపాలన వ్యవస్థకు చుక్కాని లాంటిదని అన్నారు.

ఈ సందర్బంగా ఆయన చేసిన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను ఘనంగా స్మరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్, కార్యనిర్వా హక అధ్యక్షురాలు సుంకే దీప్తి, గౌరవ అధ్యక్షుడు సుంకే రామన్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, చింత సత్యనారాయణ, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ

### 'బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం'

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్12(వాయిస్ టుడే) మంచాల మండలం కేంద్రంలో చెరువు కట్టపై లింగాయత్ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బసవేశ్వరుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పాల్గొన్నారు. బసవేశ్వరుడీ బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. 12వ శతాబ్దంలోని మహిళల హక్కుల కోసం సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప మనిషి అని కొనియాడారు. బసవేశ్వరుడి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, సుంకరి పండరీనాథ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష కురుమ, మాధగోని జంగయ్య గౌడ్ తదతరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ ఆరోవార్డు ముఖ్య నాయకుల సమావేశం

### బిఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి




కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లిలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా నివేదితని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నియమించిన సందర్భంగా, కంటోన్మెంట్ నియోజకవర్గ 6 వ వార్డ్ ముఖ్య నాయకులుతో పాండు యాదవ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే సాయన్న ఆశయ సాధన కోసం, నిరంతరం కంటోన్మెంట్ ప్రజలకు అండగా ఉండే సాయన్న కుటుంబం గెలుపు కోసం ప్రజలంతా ఒక్కటిగా ఉండాలని అన్నారు, దురదృష్ట వశాత్తూ మరణించిన లాస్య నందిత ప్రజలకు చేయాలనుకున్న మంచిని మళ్ళీ నివేదిత ద్వారా నెరవేర్చుకోవాలని కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు మెంబెర్ పాండు యాదవ్, సీనియర్ నాయకులూ డీన్ నాథ్ యాదవ్, మహేష్, మధు, మలైకా బేగం, రమాదేవి, సునంద, తదితరులు పాల్గొన్నారు. ?

## తెలంగాణ పార్లమెంటు ఎన్నికల సమన్వయ కమిటీ నియామకం: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్




నేడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎంఎల్ఏ ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్ మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసులో పవన్ కళ్యాణ్‌తో సమావేశం అయ్యారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల సమన్వయ కమిటీ నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 2024 లో జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ల కొరకై ఐదుగురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీనీ నియమించడం జరిగింది. పవన్ కళ్యాణ్ కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎంఎల్ఏ ప్రేమ కుమార్ పేరును ప్రస్తావించారు.

పార్లమెంట్ ఎలక్షన్ల కొరకై ఐదుగురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటీ సభ్యులు
1. నేమూరి శంకర్ గౌడ్ , 2. ముమ్మారెడ్డి ప్రేమ కుమార్. 3. రాధారాం రాజలింగం
4. మునుకుంట్ల సాగర్ 5. పొన్నూరి శిరీష

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత



మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణించాలని తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత అన్నారు. విబిజి ఫౌండేషన్ వనితా విభాగ్ ఫౌండర్ మడిపడిగె సత్యవతి ప్రసన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం మహిళలకు చీరలు, కుట్టు మిషన్ల పంపిణి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనాద ఆశ్రమాల్లో నిత్యావసర వస్తువులు, వృద్ధాశ్రమాల్లో బట్టలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఏదో ఒక రంగంలో నైపుణ్యం పెంపొందించుకుని ఆర్థిక పురోగతిని సాధించాలని అన్నారు. మహిళలు ఎదిగినప్పుడే కుటుంబం, సమాజం బాగుటుందని అన్నారు. ప్రతి మహిళ విద్యను అభ్యసించాలని సూచించారు. జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్నింటిలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరందని ఆమె పేర్కొన్నారు. మహిళలు పుట్టిన రోజు సందర్భంగా వేడుకల కోసం హంగు ఆర్భాటలకు వెళ్లి డబ్బులు వృదాగా ఖర్చు పెట్టకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆమె సూచించారు. సత్యవతి ప్రసన్నను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాల్లో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో శత చిత్రాల నిర్మాత తుమ్మల పల్లి రామసత్యనారాయణ, ప్రొడ్యూసర్ డిఎస్ రావు, విబిజి ఫౌండేషన్ ఫౌండర్ మడిపడిగ రాజు, మీరా విజయలక్ష్మి, సంతోష్, విశ్వేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# సంకెపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బండి సంజయ్



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 12: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ కుమార్.ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులను డిఫాల్టర్లుగా మారిస్తే అప్పులెట్లా ఇస్తారు?తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను దోచుకుంటుంటే పట్టించుకోరా?కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా వడ్లు ఎందుకు కొనడం లేదనీ తీవ్రంగా మండిపడ్డారు.

రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతన్నలు ఢిల్లీకి పంపడానికి పైసలుంటయ్... రైతులకు రూ. 500 బోనస్ ఇవ్వడానికి పైసల్లేవంటారా? ప్రక్రుతి వైపరీత్యాలతో పంట నష్టపోతే ఇన్ పుట్ సబ్సిడీ ఎందుకివ్వరనీ 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయరని ప్రశ్నిస్తే నాపై అవినీతి ఆరోపణలు చేస్తారా? అని అన్నారు.సర్కార్ మీదే కదా.... దమ్ముంటే కేసులు పెట్టండి.

**రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసిన ఘనత మోదీదే..**

పడిగాపులు కాస్తున్నా వడ్లను కొనుగోలు చేయడం లేదంటూ వాపోయిన రైతులు.తాలు, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 7 కిలోలు కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీ మేరకు తాలు, తరుగు లేకుండా వడ్లను కనీస ధరకు కొనుగోలు చేయాల్సిందేనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బండి సంజయ్ కుమార్. ఆయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్, వినోద్ రావు లను ఓడిస్తాం: మల్యాల సుజిత్ కుమార్



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12( వాయిస్ టుడే): రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బండి సంజయ్ వినోద్ రావు లను కాంగ్రెస్ శ్రేణులు ఓడించి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. పార్టీ శ్రేణులంతా పార్లమెంట్ ఇంఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు ఓటర్ల వద్దకు వెళ్లి అభ్యర్థించాల్సిందిగా కోరారు. పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించిన వెంటనే ప్రజలంతా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతారని తెలిపారు. ప్రజల్లో బండి సంజయ్, వినోద్ రావు ల పట్ల తీవ్ర వ్యతిరేకత ఉన్నదని ఖచ్చింతంగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం.. వాహనదారుల నరకయాతన



కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 12 ( వాయిస్ టుడే): గత బారాస ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఎంతో ఆర్భాటంగా నిర్మాణ పనులు చేపట్టిన కరీంనగర్ పట్టణం నుండి వేములవాడ ప్రధాన రహదారి పనులు ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనుకకు అన్నట్లు నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల వేములవాడ ప్రధాన రహదారి పైన వాహనదారుల ప్రయాణం నరక కూపంలా తయారు అయింది. గత నాలుగు సంవత్సరాలుగా కేవలం 18 కిలోమీటర్ల రహదారి నిర్మాణంలో గల కల్వర్టు నిర్మాణం ఇప్పటికీ పూర్తి చేయకుండా గుత్తేదారులు కాలయాపన చేస్తూన్నా అధికారులు కానీ ప్రజా ప్రతినిదులు కానీ కనీసం కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. ప్రధాన రహదారి మధ్యలో గల పలు బ్రిడ్జి నిర్మాణం పనులలో బాగంగా పూర్తి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా రోడ్డు వెడల్పులో బాగంగా పాత బ్రిడ్జీలను పూర్తిగా తొలగించకుండా నిబంధనలకు విరుద్ధంగా వాటికి అనుబంధంగా మాత్రమే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టినా కనీసం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం ప్రజలకు పలు అనుమానాలు కలుగుతున్నాయి. ప్రధాన రహదారి పైన బావుపేట( అసిఫ్ నగర్) ప్రాంతంలోని బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పాటికి పూర్తి చేయకపోవడం వల్ల వాహన దారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిదులు వెంటనే తగు చర్యలు తీసుకొని బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని వాహన దారులు కోరుతున్నారు.



## ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లిలో నీటి కష్టాలు.. అల్లాడుతున్న జనం

### నాలుగేళ్లుగా సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్న కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్

**-సమస్యను పట్టించుకోని అధికారులు**

కరీంనగర్ ఏప్రిల్ 12(వాయిస్ టుడే )కరీంనగర్ నగరపాలక ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కి నీటి కష్టాలు మొదలయ్యాయి. ఇక్కడి ప్రాంతంలో నీళ్ల కోసం జనం అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లో నీటి కష్టాలు అన్ని ఇన్ని కావు. ఐదేళ్లుగా ఇక్కడి ప్రాంత ప్రజలు నీటి అవసరాల కోసం అష్ట కష్టాలు పడుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడి ప్రాంతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాల పై కాలం కావస్తున్న మున్సిపల్ నీళ్లు అందించిన దాఖలాలు ఇక్కడ లేవు. ప్రధానంగా తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాలైనా నేటికీ డివిజన్ ప్రజలకు తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉంది.ప్రధానంగా డివిజన్లోని సరస్వతి నగర్ త్రాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారడంతో కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా ప్రతి వేసవికాలంలో ప్రజలకు మంచినీటినిఅందిస్తున్నారు. తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో ఉన్న పైపులైన ద్వారా, పలు బావిల ద్వారా నేటికీ ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. మున్సిపల్ పరిధిలో విలీనమైన తీగలగుట్టపల్లిలో 30% ఉన్న సరస్వతి నగర్ ప్రాంతంలో మున్సిపల్ పైప్ లైన్ పనులను పూర్తి చేయలేని పరిస్థితి ఉంది. ఇక్కడి ప్రాంతంలో తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉంది. నగరవ్యాప్తంగాగతంలో 24 గంటలు మంచినీటిని ఇస్తామని, నేడు ఒక గంట కూడా తాగునీటిని సక్రమంగా ఇవ్వలేని పరిస్థితికి నగరపాలక సంస్థ వచ్చింది. కరీంనగర్ పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీరును అందించడానికి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ ఈ విషయంలో ఫెయిల్యూర్ అయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. తీగల గుట్టపల్లి కాకుండా కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలన్నింటిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతాలు కార్పొరేషన్ లో విలీనమై ఐదు సంవత్సరాలు గడిచిన నేటికీ మున్సిపల్ తాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు, కార్పొరేటర్లు మొత్తుకున్న పెడచెవిన పెడుతున్నారు. నగరంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలంతా కోరుకుంటున్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా టేల భూమయ్య నియామకం



వాయిస్ టుడే కరీంనగర్ (ఏప్రిల్ 12) నగరానికి చెందిన మాజీ కార్పొరేటర్ టేల భూమయ్యను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, డీసీసీ అధ్యక్షులు, మనకొండుర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి తేటేల భూమయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ మరియు ఇతర నాయకులు



వాయిస్ టుడే - హుజురాబాద్: శుక్రవారం రోజు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ మరియు బిజెపి నాయకులు పంజాల సతీష్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీగా బండి సంజయ్ కరీంనగర్‌కు చేసింది ఏమి లేదు: పద్మాకర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12( వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి కరీంనగర్ ప్రెస్ భవన్ లో పత్రిక విలేకరుల సమావేశంలో నేతలు మాట్లాడుతూ 48000 కోట్లు పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లించిన నియోజకవర్గ ప్రజలకు కేంద్ర నిధులతో ఎంపీగా బండి సంజయ్ చేసింది ఏమిటి. టివి యాంకర్ గా సమాజానికి పరిచయమైన రాణీ రుద్రమ కు రాజకీయాలపై అవగాహన లేదు.మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాంటిది. ఎంపీ గా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిపై నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెబుతారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై ఆయన పోరాటం గురించి నాటి ప్రతిపక్ష నేతలు సైతం కొనియాడిన సందర్భాలు ఉన్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం అన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలోని హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలుపొందడం పొన్నం పనితనానికి నిదర్శనం అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన వారు ఎంపీ నిధులతో చేసిన అభివృద్ధిని బండి సంజయ్ చేశారు తప్ప, గతంలో బిజెపి స్టేట్ చీఫ్ గా, కరీంనగర్ ఎంపీగా కేంద్ర నిధులతో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చూపించండి. ఎంపీగా వేములవాడ రాజన్న దేవాలయానికి, కొండగట్టు అంజన్న ఆలయాల అభివృద్ధి కోసం బండి ఎన్ని నిధులు తెచ్చారో రాణీ రుద్రమ తెలుసుకోవాలి. మా పార్టీ అభ్యర్థి ఎంపిక అధిష్టానం చూసుకుంటుంది, అభ్యర్థి ఎవరైనా కరీంనగర్ లో ఎగుర వేసేది కాంగ్రెస్ జెండానే. మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవాకులు చెవాకులు పేలితే ఈ గడ్డపై అడుగు పెట్టలేరు అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 14న కరీంనగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడతాం. ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొననున్నారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి రాజిరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సిరాజ్ హుస్సేన్, కాంగ్రెస్ నేతలు సిరికొండ శివప్రసాద్, కనక రెడ్డి, హైమద్ అలి, చింతల ఎల్లా రెడ్డి, జూపాక సుదర్శన్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కలిసి దీవెనలు పొందుతున్న నివేదిక

కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న జోరు పెంచారు. భేటీలు, ఆత్మీయ సమావేశాలతో దూసుకెళ్తున్నారు. అందులో భాగంగా పలువురు ముఖ్య నేతలతో నివేదిత భేటీ అయ్యారు. ముందుగా మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆమె కలిశారు. వెస్ట్ మారేడ్ పల్లిలోని తలసాని నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా విజయీభవ అంటూ నివేదితను తలసాని ఆశీర్వదించారు. అనంతరం మాజీమంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డితోనూ ఆయన నివాసంలో నివేదిత భేటీ అయ్యారు. ప్రతి ఒక్క ఓటరును కలిస్తే బీఆర్ఎస్ కు భారీ మెజార్టీ ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న సేవలను కంటోన్మెంట్ ప్రజలు ఎన్నటికీ మరువబోరని చెప్పారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ మీటింగ్ జరిగింది. ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలు చర్చించారు. సాయన్న కుటుంబానికి ప్రజల్లో ఉన్న సానుకూలత నేపథ్యంలో మరింత ముమ్మరంగా ప్రచారం చేసి, భారీ మెజార్టీ సాధించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



## మాజీమంత్రి గీతారెడ్డిని కలిసిన శ్రీ గణేష్

కంటోన్మెంట్, ఏప్రిల్ 12 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ మాజీ మంత్రి గీతారెడ్డిని తన నివాసంలో తన కార్యకర్తలతో మర్యాదపూర్వకంగా కలిసి ఆమె ఆశీర్వాదం తీసుకున్న శ్రీ గణేష్ ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల నేపథ్యంలో భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కబరస్థాన్ కై సంతకాల సేకరణ

### స్మశాన స్థలాన్ని సాధించినందుకు కలిసి నడుద్దాం అంటూ నినాదాలు

జూబ్లీహిల్స్ ఏప్రిల్ 12( వాయిస్ టుడే ) రహ్మత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లో డెక్కన్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీగ్నిచర్ కాంపెయిన్ తో పాటు నలభై (40)అడుగులు నడుస్తాం అనే నినాదం తో ఎయిర్పాటు చేసారు... కాంపెయిన్ లో భాగంగా డెక్కన్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ..... విశ్వ నగరంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంలో ఇరుకైన గల్లీలు, ఎత్తైన ఇల్లు, చాలీచాలని స్థలంలో జీవిస్తున్న నగర వాసులకు మరణానంతరం సైతం తిప్పలు తప్పడం లేదు. కుటుంబ సభ్యులు మరణిస్తే ఆచార సాంప్రదాయాల మేరకు ఖననం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబ సభ్యులలో ఎవరిదో ఒకరిది తవ్వి అదే స్థలంలో ఖననం చేయాల్సిన దుస్థితి. దీంతో కుటుంబంలోని వ్యక్తి మరణించిన దుఃఖంతో పాటు ఖననం పై కూడా తీవ్ర ఆలోచన చేయాల్సిన దుస్థితి ఉందని వాపోతున్నారు రహమత్ నగర్ వాసులు. సుమారు 50 ఏళ్ల క్రితం స్థానిక 18 బస్తీలకు కలిపి రెండు ఎకరాల స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించారు. విపరీతంగా పెరిగిన జనాభా తో సదరు స్థలం సరిపోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఎంతో కాలంగా అప్పటి ప్రభుత్వాలకు స్థానిక నేతలకు మొరపెట్టుకున్న ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో స్థానికులంతా కలిసి గ్రేవీ యార్డు కోసం సంతకాల సేకరించారు. అనంతరం స్మశాన వాటిక కోసం 40 అడుగుల నడుద్దాం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వ వెంటనే స్పందించి స్మశాన వాటికకు తగినంత స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



## శివ సాయి కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 12) : బోయిన్ పల్లి డైరీ ఫామ్ రూట్ లో శ్రీనివాస్ రెడ్డి, మనోహర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన శివ సాయి బాంకెట్ హాల్ ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఇలాంటి బాంకెట్ హాల్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కిషోర్ చారి, సత్తిరెడ్డి, అరుణ పాల్గొన్నారు.

## బ్రిటిష్ కంటే ప్రమాదం మార్వాడి వ్యాపారాలు



వాయిస్ టుడే - జమ్మికుంట: శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జోన్ కమిటీ సభ్యులు రాము. మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ పాలనలో చిన్నచిన్న వ్యాపారలతో మొదలై ఎగుమతులు. దిగుమతులతో దేశ సంపదను దోసుకుపోయారు అన్నారు. అదేవిధంగా ఈనాడు మార్వాడిస్, చాయ్, సమోసా, జిలేబి తో, చిన్న చిన్న వ్యాపారలతో మొదలై, నేడు దేశాన్ని శాసించే స్థాయికి ఎదుగుతున్నారు. మార్వాడిస్, అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో స్థానిక వర్తక, వాణిజ, వ్యాపారులపై, మరియు నిరుద్యోగులపై వేటు. ఏ పట్టణానికి పోయిన ఏ పల్లెటూరుకుపోయిన గాని మార్వాడి వ్యాపారంలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి అని అన్నారు. ఈరోజున ప్రతి వ్యాపారంలో మార్వాడి ముందుంటున్నారు. వినాయక, విగ్రహాలతో మొదలు పెడితే హనుమాన్, దుర్గామాత, విగ్రహాల ఊరేగింపులతో, నేడు చాయ్ అమ్మడు కా నుండి మొదలుకొని. బడా షాపింగ్ మాల్స్, సెకండ్ క్వాలిటీతో కిరణం షాపులు, టెక్స్టైల్స్ బట్టల షాపులు, ప్లైవుడ్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, సూపర్ మార్కెట్లు, మొబైల్ షాప్, బంగారం షాపులు, బోల షాపులు, ఐరన్ & హార్డ్వేర్, పెయింటింగ్ & సానిటరీ స్టోర్స్, టైల్స్ సెంటర్స్, హోమ్ నీడ్స్ అండ్ ఫర్నిచర్స్, ఎలక్ట్రానిక్స్, స్వీట్ హౌస్ లు, ఫ్రూట్ షాపులు, జ్యూస్ సెంటర్లు, గప్చుప్ బండ్లు, టిఫిన్ సెంటర్స్, హోటల్స్, ఏజెన్సీలు, బుక్ స్టాల్స్, బ్యాంగిల్ సెంటర్స్, కవర్ స్టోర్స్, రాష్ట్రంలో ఏ జిల్లాకు పోయినా ఏ మండల కేంద్రానికి పోయినా గాని వీధి వీధికి గల్లి గల్లికి మార్వాడి దుకాణాలు ఉన్నాయి అని అన్నారు. ఈ యొక్క మార్వాడీ వ్యాపారులు అందరూ సిండికేట్ గా మారి సెకండ్ క్వాలిటీ వస్తువులతో అధిక ధరలు పెట్టి స్థానిక అమాయక ప్రజలను మరియు చిన్న చిన్న వ్యాపారుల రక్తం త్రాగుతున్నారు అని అన్నారు. వీరి వల్ల స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకి ఉపాధి దొరక కా బ్రతకడానికి కష్టంగా ఉంది అని అన్నారు. వెంటనే వీరి షాప్ లపై లేబర్ ఆఫీసర్, మరియు ఫుడ్ ఇన్స్పెక్టర్, ఉన్నంత అధికారులు తనిఖీలు చేసి స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులను, కలుపుకొని ఆందోళన, పోరాటాలు, నిర్వహిస్తామని ప్రభుత్వ నీ హెచ్చరించారు.

## నేటి బూత్ విజయ సంకల్ప అభియాన్ విజయవంతం చేయండి

### బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



కరీంనగర్ ఏప్రిల్ 12(వాయిస్ టుడే )జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో 400 స్థానాలు గెలుపే లక్ష్యంగా బిజెపి జాతీయ నాయకత్వం పనిచేస్తుందని, అందులో భాగంగా ప్రతి పార్లమెంటు పరిధిలో బూత్ విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమం చేపడుతున్నందున శనివారం రోజున కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్లో ఉదయం 9:30 ని గంటలకు జరిగే ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. శు క్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ బూత్ విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమానికి సంబంధించి పోలింగ్ బూత్ బాధ్యులందరూ ఇట్టి కచ్చితంగా పాల్గొనాలన్నారు. జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి నేషనల్ (ఆర్గనైజింగ్ )జనరల్ సెక్రెటరీ శివ ప్రకాష్ జి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు.

## బిజెపి నాయకున్ని పరామర్శించిన ఎంపీ సంజయ్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 12 : బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన చొప్పదండి నియోజకవర్గం బిజెపి పార్టీ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి తండ్రి ఉదారి శంకరయ్య ఏడు రోజుల క్రితం మృతి చెందగా శుక్రవారం రోజు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట అల్లాడి రమేష్,గుడి రవీందర్ రెడ్డి,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయలు చెల్లించాలి

### బోయినపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 12: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఉపాధిహామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి ఉపాధి హామీ కూలీలకు సరైన సమయంలో వారి బ్యాంకు ఖాతాలో గత కొన్ని రోజులుగా డబ్బులు పడకపోవడం వల్ల ఉపాధి హామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయలు ఇవ్వాలని జీవో ఏదైతే జారీ చేసిందో యుద్ధ ప్రాతిపదిగిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు ఎన్ని డబ్బులు పడుతుంది ఎంత పడుతుంది, అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని అధికారులకు ఆదేశాలు జారీ చేసి 300 రూపాయలు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరి రత్నంపేట గ్రామ ఉపాధి కూలీలు గొండ మురళీ, లింగంపల్లి ఎల్లయ్య, రామంచ కనకయ్య, గొండా అనితా, ఎల్లవ్వ, పాల్గొన్నారు.

## మునగాల మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



మునగాల ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) మునగాల మండలంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆకస్మిక పర్యటన చేసి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రైస్ మిల్లును తనిఖీ చేసి, సదరు యజమానితో మాట్లాడుతూ సీఎంఆర్బిఎం ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తదనంతరం బరాకతి గూడెం లోని జడ్పీ హైస్కూల్లో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నిర్మాణంలో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, మునగాల మండల తాసిల్దార్ వి. ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ మెయిన్ పంపింగ్ వద్ద పైపు రిపేరు ఉన్నందున నీరు నిలుపుదల

మునగాల ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) మిషన్ భగీరథ వాటర్ సప్లై లో భాగంగా మెయిన్ పంపింగ్ వాటర్ పైపు గరిడేపల్లి మండల కేంద్రంలో లీకేజీ ఉండి రిపేరు ఉన్నందున శనివారం రాత్రి నుండి సోమవారం రాత్రి వరకు అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటిని నిలుపుదల చేస్తున్నట్టు మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ మూడు రోజులు ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, గ్రామాలలో కనీస వసతులకు కావాల్సిన నీటిని గ్రామపంచాయతీ వారు వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సప్లై చేస్తారని ఆయన తెలిపారు.

## నేడు కరెంటు నిలిపివేత

మునగాల ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం సబ్స్టేషన్ పరిధిలోని గణపవరం తిమ్మారెడ్డి గూడెం కొక్కిరేణి గ్రామాలలో శనివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు 33 కెవి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్లు నరికివేత కొరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్టు ఈ మూడు గ్రామాల ప్రజలు సహకరించాలని ఏ ఈ వికాస్ కోరారు.

## బావిలోపడి యువకుడు మృతి



చందుర్తి వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 12:రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామానికి చెందిన రాచర్ల కౌశిక్ 23 అనే యువకుడు ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ వెళుతుండగా సిద్దిపేట జిల్లా ఇమాంబాద్ వద్ద రోడ్డు పక్కన ఉన్న బావిలో పడి మృతి చెందాడు. మృతునికి తల్లిదండ్రులు మల్లేశం లక్ష్మి, ఒక సోదరుడు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## సార్జాలలో ఉగాది వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాలు




రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 12: షార్జాలో ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక, సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులచే ఉగాది పండుగ యొక్క విశిష్టతను తెలియచేస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. పండితులు సతీశ్ శర్మచే పంచాంగ శ్రవణం, పలు దైవ సంబంధిత శ్లోకాలతో భగవన్నామస్మరణ చేయడం జరిగింది. షడ్రుచులతో ఉగాది పచ్చడిని మహిళా విభాగ సభ్యులు తయారు చేసి హాజరయిన వారందరికీ పంపిణి చేయడం జరిగింది. ఉగాది వేడుకను దృష్టిలో పెట్టుకొని పలు క్రీడ కార్యక్రమాలలో విజేతలుగా నిలిచిన మహిళలకు , పురుషులకు, చిన్నారులకు నిర్వాహకులు బహుమతులు అందచేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సుమారు 250 తెలంగాణ రాష్ట్రానికి చెందిన కుటుంబాలు , యువకులు పాల్గొన్నారు , చిన్నారులు , మహిళ విభాగం ప్రదర్శించిన క్లాసికల్ డాన్స్ , కీర్తనలు అందరిని అలరించాయి. హాజరయిన ప్రతి ఒక్కరికి 12 రుచులతో సాంప్రదాయక వంటలు తో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమ నిర్వహణకు స్పాన్సర్స్ గా నిలిచిన నితి గ్రూప్, గ్రూప్ అఫ్ కంపెనీ, డైమండ్ ఫాల్కన్ , రియల్ టేస్ట్ రెస్టారెంట్ , బ్లూ మార్క్ టెక్నికల్ సర్వీసెస్ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి శ్రీనివాస్ రెడ్డి, వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ పీచర, కార్యవర్గ సభ్యులు జగదీశ్ రావు , వినోద్ ఆచారి , శేఖర్ గుండవేని , సాయి చందర్, తిరుమల్ రావు , శ్రీనివాస్ ఎలిగేటి ,సురేష్ రెడ్డి , రఘు , శ్రీనివాస్ కస్తూరి , చైతన్య చకినము, వెంకటేష్, రాము, సంతోష్ కుమార్ , రాజ శేఖర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , సరోజ , మౌనిక , దీపిక, మమత, విపుల , సుధ, వనజ , సంధ్య , లక్ష్మి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాలుడు మృతి



చందుర్తి వాయిస్ టుడే న్యూస్ ఏప్రిల్ 12:రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన మేకల శంకర్-శ్యామల దంపతుల కుమారుడు మనోహర్ రుద్రంగిలోని ప్రైవేటు పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. కొన్ని రోజుల నుండి అనారోగ్యంగా ఉండడంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మనోహర్ శు క్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబీకులు బోరుబోరున నిలపిస్తున్నారు. గ్రామంలో విషాదం నెలకొంది.



## చందుర్తిలో పర్యటించిన బండి సంజయ్

చందుర్తి వాయిస్ టుడే న్యూస్ ఏప్రిల్ 12:రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలోని ఆరో వార్డుల నిర్మిస్తున్న సిసి రోడ్లు పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పనులు సక్రమంగా సాగుతున్నాయని పలువురు తెలిపారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ బిజెపి నాయకులు చెన్నమనేని వికాస్ రావు జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్ బిజెపి నాయకులు తిరుపతి భాస్కర్ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఖబ్రస్థాన్‌కు , ఈద్గాల నిర్మాణానికి నిధులు కేటాయించండి

### తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలిసిన జామె మజీద్ కమిటీ సభ్యులు



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 12': తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మ తుల్లా హుస్సేన్ నీ గంభీరావుపేట మండల కేంద్రము లో నూతనంగా ఎన్నుకోబడిన జామే మజీద్ కమిటీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జామే మజీద్ కమిటీ సభ్యులను అజ్మతుల్ల హుసేన్ అభినందించారు. మా గ్రామములో ఖబ్రస్థాన్ కు స్థలం కావాలని, ఈద్గా నిర్మాణమునకు వక్ఫ్ బోర్డు తరఫున నిధులు మంజూరు చేయాలని నూతనంగా ఎన్నుకోబడిన జామే మజీద్ కమిటీ సభ్యులు కోరగా తన వంతుగా సహకరిస్తానని ఆయన అన్నారు. ఆజ్మతుల్ల హుస్సేన్ నీ కలిసిన వారిలో జామే మజీద్ కమిటీ అధ్యక్షులు జహంగీర్, లాల్ మహమ్మద్, రఫిక్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ అన్నారు.

## ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం



మునగాల ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునగాల మండల కేంద్రంలో రైతు సంఘం జెండా ఎగురవేసిన జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు దేవరం వెంకటరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని 1936 ఏప్రిల్ 11న వలస పాలనకు భూస్వామ్య పీడనకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతుల పోరాటం సంఘటిత పరిచే క్రమంలో ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిరికొండ యాదగిరి ,పాల బిందెల చిరంజీవి, సిరికొండ సురేష్, సిరికొండ వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య ,తురక గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ పాటించలి: సీఐ రజిత రెడ్డి

### “కేంద్ర బలగాల జెండా మార్చ్”

చింతలపాలెం, వాయిస్ టుడే (12 ఏప్రిల్ 2024) సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల . తమ్మారం నక్కగూడెం కిష్టాపురం . పీక్ల నాయక్ తండా .లోని కీలక గ్రామాల్లో జెండా మార్చ్ నిర్వహించారు. సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండల వ్యాప్తంగా ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు సిబ్బంది అంతా బాగా కృషి చేయాలని కోరారు. కేసుల్లో ఉన్న వారిపై ఎన్నికల సంఘం దృష్టి సారించాలని ఆమె అన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని గ్రామాలలో.కేంద్ర బలగాలతో కవాతు జెండాను నిర్వహించారు. ఎస్సై సైదిరెడ్డి. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# దళిత మహిళను లైంగికంగా వేధించిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేయాలి: దళిత సంఘాల డిమాండ్



తొర్రూరు, ఏప్రిల్ 12 వాయిస్ టుడే : తొర్రూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో క్యాషియర్ గా పనిచేస్తున్న ఎస్సీ మాదిగ కులానికి చెందిన మహిళను అదే సెంటర్లో సీఈఓ గా పని చేస్తున్న మురళి కులం ముదిరాజు వెలికట్ట గ్రామానికి చెందిన వ్యక్తి గత కొద్దిరోజులుగా దళిత మహిళను లైంగికంగా వేధించడంతో ఈనెల నాలుగో తేదీన తొర్రూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయకుండా కాలయాపన చేయటంతో, తొర్రూరు పట్టణంలో ఉన్న దళిత సంఘాల ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా దళిత ప్రజాప్రతినిధి అయిన మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎస్సీ ఎస్టీ మహిళలకు రక్షణ కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దళిత మహిళ తనను లైంగికంగా వేధించాడని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చి పది రోజులు గడిచిన ఇప్పటివరకు దానిపై కఠినమైన చర్యలు తీసుకోకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీస్ వారు చేతులు దులుపుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు.పోలీస్ నిర్లక్ష్యం మూలంగానే వెలుగు మురళి బయట స్వేచ్ఛగా తిరుగుతున్నాడని వారన్నారు. ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించక పోవడం ఇది కుల వివక్షక నిదర్శనమని వారు తెలిపారు. భారతదేశంలో రాజ్యాంగబద్ధంగా మహిళలకు కల్పించే రక్షణ కరువైపోవడానికి కుల అహంకారమే కారణమని దళిత మహిళలకు దళితులకు రక్షణ అనేది గాలిలో దీపంగా మారిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తుల పట్ల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంతో, దళితులు దళిత సంఘాలు బహిరంగంగా సమావేశాలు నిర్వహించుకునే దౌర్భాగ్య పరిస్థితి ఈ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుందని వారన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి దళిత మహిళను లైంగికంగా వేధించిన వెలుగు మురళిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని సమక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో తొర్రూరు పట్టనకేంద్రంలో దశల వారి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నకరకంటి కొమురయ్య ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తలారి అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రావిశెట్టి వెంకన్న, వడ్లకొండ వెంకట సాయిలు, సంజీవ, డోనక ఐలయ్య, ధర్మారపు నాగన్న, రాయిశెట్టి ఉపేందర్ యాకేందర్, తదితరులు పాల్గొన్నారు.





## మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ మళ్లీ కైవసం చేసుకోబోతుంది

### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ధీమా

సంగారెడ్డి జిల్లా : పటాన్ చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామంలో గణేష్ గడ్డ దేవాలయంలో పూజా కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ ఎం పి అభ్యర్థి నీలం ముదిరాజ్ తరపున ఎన్నికల ప్రచార రథాలను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ. కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మైనం పల్లి హనుమంతరావు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మెదక్ లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది. ఇతర పార్టీలు బీసీలను బహిష్కరించాయన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రణాళికా బద్ధంగా పార్టీ విజయానికి కృషి చేస్తున్నామని,. పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు శాసనసభ ఎన్నికలలో కొంత కమ్యునికేషన్ గ్యాప్ తో ఓటమి పాలయ్యామని, పొరపాట్లు సాదారణంగా జరుగుతుంటాయని.. వాటిని మనమే పరిష్కారం చేసుకుందామన్నారు. బేషజాలు, భేదాభిప్రాయాలు వీడనాడి పార్టీ గెలుపునకు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ యంపి ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ కు మాత్రమే పోటీ ఉంటుందన్నారు మేము కొట్టే పంజాలకు ఇతర పార్టీలు గిలగిల కొట్టుకోవాల్సిందేనన్నారు. మెదక్ పార్లమెంట్ సీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ బిసీలకు కాంగ్రెస్ మాత్రమే అవకాశం కల్పిస్తుంది న్నారు ఈ సారి మెదక్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు.

## ఈనెల 14న కరీంనగర్ లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలి

### సంగారెడ్డి జిల్లా మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ వనరిగారి వీరేశం



ఈనెల 14 తారీకు ఆదివారం కరీంనగర్ లో జరిగే పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంగారెడ్డి జిల్లా జర్నలిస్టు ఫోరం కన్వీనర్ వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు మున్నూరు కాపులకు పటేల్ గ్రాజిట్ సాధన వెయ్యి మంది విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మాణం తదితర డిమాండ్ల సాధన కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టులు పాల్గొన్నారు

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి (ఏప్రిల్ 12) నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం ఏడ్ బిడ్ గ్రామంలో ఆర్పిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సరఫరా బాటిల్లను ఆర్పిఎఫ్ ఫౌండేషన్ అధినేత రమ్య గ్రూప్ ప్రసాద్ యాదవ్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్పీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా వైద్యం అలాగే రైతులకు స్వచ్ఛందంగా సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల చదువుకునే యువతకు స్వచ్ఛందంగా సేవ చేయబోతున్నామని అలాగే నిరుపేద కుటుంబాలకు వైద్యం పరంగా ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు.



## వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చిన కెసిఆర్



హనుమకొండ 12 ఏప్రిల్ (వాయిస్ టుడే ప్రతినిధి) వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిపై కేసీఆర్ తన నిర్ణయం మార్చుకున్నారు. తొలుత తాటికొండ రాజయ్య ఎంపీగా పోటీ చేస్తారని ప్రకటించిన తరువాత మళ్ళీ రాజయ్య కాకుండా డా.మారేపల్లి సుధీర్ కుమార్ పేరును ప్రకటించారు. సుధీర్ కుమార్ ప్రస్తుతం హనుమకొండ జడ్పీ ఛైర్మన్ గా ఉన్నారు.

## బీజేపీ 34వ డివిజన్‌లో భారీ చేరికలు



వరంగల్ ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) భారతీయ జనతా పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గం జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చేతుల మీదుగా దాదాపు 200 మంది స్వచ్ఛందంగా బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. 34వ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ సమక్షంలో పోచమ్మ గుడి ప్రాంతానికి చెందిన జారతి దేవక్క ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధిని గుర్తు చేస్తూ ఏక్ బార్ ఫిర్ సే మోదీ సర్కార్ ఈసారి తెలంగాణ లో మోదీ సర్కార్ అంటూ నినదిస్తూ మళ్ళీ మరోసారి మోదీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ నేను మోదీ కుటుంబ సభ్యుడినే అని ప్రతి ఒక్కరు భావిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయంలో మనవంతు కృషిచేయాలని కార్యకర్తలను కోరారు. బిజెపి పార్టీలో చేరిన వారు జారుతి దేవి, మణెమ్మ, భారతమ్మ ,సంధ్య, లక్ష్మీ, ముత్యాలు, శ్రీలత, పుష్ప, శృతి, పద్మ బుజ్జమ్మ, ధనమ్మ, రజిత, రమాదేవి ,కృష్ణవేణి ,ఉషారాణి, రమా, భాగ్యలక్ష్మి ,అరుణ, స్వరాజ్యం ,హేమలత, ఈశ్వరమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి

### జర్నలిస్ట్ ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఉంగరాల సమ్మయ్య



వాయిస్ టుడే ప్రతినిధి మహబూబాబాద్‌ద: ఆదివారం కరీంనగర్ లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలని మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఉంగరాల సమ్మయ్య ఒక ప్రకటనలో కోరారు . పటేల్ యూత్ గర్జన సభ లో పలు అంశాలపై చర్చ అనంతరం పటేల్ గెజిట్ కోసం గ్రామస్థాయి నుండి, మండలం, డివిజన్, జిల్లా, ప్రెస్ అప్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన, పత్రాలు, వాటి పూర్తి వివరాలు కూలంకశంగా చర్చ ఉంటుందన్నారు. ఇకనుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిసరిగా గెజిట్ తీసుకొస్తామని, అలాగే వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వేరువేరుగా వెయ్యి మంది తో కూడిన బాలికల హాస్టల్ వసతి గృహం ఏర్పాటు కు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని మున్నూరుకాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## పార్లమెంట్ బూత్ సమ్మేళనానికి తరలిన బీజేపీ శ్రేణులు



తొర్రూరు, ఏప్రిల్ 12 వాయిస్ టుడే : వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కాంక్షిస్తూ శుక్రవారం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంట్ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి తొర్రూరు మండలం నుండి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది.స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ ప్రదాని కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రదాని నరేంద్ర మోడీ కి కానుకగా అందించేందుకు బీజేపీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని పిలుపునిచ్చారు.వరంగల్ పార్లమెంటు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈసారి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.స్థానికుడైన అరూరి రమేష్ ని గెలిపిస్తే మోడీ సహకారంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి క్రృషి చేస్తారని తెలిపారు.కేంద్రంలో 400 వందల సీట్లతో బీజేపీ మూడో సారి అఖండ విజయం సాధించడం ఖాయమని, తెలంగాణ లో విశేషమైన స్పందన వస్తుందని ఈసారి 12సీట్లు గెలిచి చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల,శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ కమిటీ అధ్యక్షులు, వివిధ మోర్చాల భాద్యులు పైండ్ల రాజేష్, మంగళపల్ళి యాకయ్య, గడల శేఖర్, గట్ల భరత్,సిహెచ్.విజయ్ కుమార్,వినయ్ శర్మ,ఆర్.రాజకుమార్,కాగు నవీన్, గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, శ్రీనివాస్, శ్రీనాథ్, ఛలపతి రాజ్, భషీర్, యాకన్న, సురేష్, శివ, తేజస్, సునిల్, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్‌లో ప్రమాదం



హనుమకొండ 12 ఏప్రిల్ (వాయిస్ టుడే ప్రతినిధి) ఆర్టీసీ బస్సు టైర్లకింద పడిన మహిళా ప్రమాదంలో సదరు మహిళాకు రెండు కాళ్ల విరిగిపోయిన ఘటన ప్రమాదానికి గురైన మహిళా హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన మహిళగా సమాచారం. ముదిరాజు కులానికి చెందిన కావటి రాజక్క (48) గా తెలుస్తోంది. సదరు మహిళ వృత్తిరీత్యా చేపలు అమ్ముకునే మహిళగా సమాచారం. ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముదిరాజ్ సంఘం సంపూర్ణ మద్దతు

**బడుగు బలహీన వర్గాలు అందరూ ఏకం కావాలి**

**రాజ్యాధికారం కొందరికే కాదు అందరి సొత్తు కావాలి**



షాద్‌నగర్ వాయిస్ టుడే ఏప్రిల్ 12: మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు ఇప్పటికైనా మన అన్ని కులాలు ఏకమై మన సత్తా ఏంటో నిరూపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. బడుగు బలహీన వర్గాలకు చెందిన అన్ని కులాలు ఏకం కావాలని ఏప్రిల్ 14 ఆదివారం మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని కేశంపేట్ రోడ్ నుండి వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు భారీ ర్యాలీతో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అన్ని కులాలకు చెందిన ముదిరాజులు, మాల,మాదిగ,గౌడ, యాదవ, కురుమ,చాకలి,మంగలి, కుమ్మరి, కమ్మరి, వడ్డెర, మొదలగు కులాలకు మరియు అన్ని జాతులకు చెందిన ముఖ్య నాయకులు కుల పెద్దలు రాజకీయ నాయకులు మేధావులు పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేసుకుని బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం లో తీరని అన్యాయం జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా మేల్కొని మన హక్కుల సాధనకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.అందుకే ఈ రాజ్యాధికారం మనందరి సొత్తు బడుగు బలహీన వర్గాలు ఏకమైతే మన రాజకీయ స్వప్నం సహకారం అవుతుంది. కాబట్టి మనందరి ఆశయ సాధనకు కృషి చేయవలసిన బాధ్యత మనందరిపై ఉంది బడుగు బలహీన వర్గాలకు చెందిన అన్ని కుల సంఘాల నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు మాతో కలిసి వచ్చి పూలే,అంబేద్కర్ ఆశయ సాధనకు మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ముదిరాజ్ సంఘం నాయకులు తెలియజేయడం జరిగింది మన ఉనికిని మన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి చేయి చేయి కలిపి ముందుకెళ్లాలని అందరూ ఏకాభిప్రాయంతో నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువత కన్వీనర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశయ సాధనకు నిరంతరం జ్యోతిరావు పూలే అంబేద్కర్ మహనీయులు జాతి చైతన్యం కోసం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపేందుకు జనాల్లో చైతన్యం తీసుకువచ్చిన మహనీయులు మనకు ఆదర్శం వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరము కృషి చేయాలి అని అన్నారు. ప్రతి ఒక్కరూ పదిమందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. షాద్ నగర్ ముదిరాజ్ సంగం తాలూకా ముదిరాజ్ కన్వీనర్ మంగ వెంకటేష్, షాద్ నగర్ గౌరవ అధ్యక్షులు అంచరాములు, అందె పైలయ్య కానుగు అనంతయ్య ముదిరాజ్ ఫరూఖ్ నగర్ కొండ యాదయ్య ముదిరాజ్ సంఘం ప్రధాన కార్య కార్యదర్శులు పూజారి మల్లేష్ ముదిరాజ్ గడ్డమీద రమేష్,షాద్ నగర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బైరమోని మహేష్, మరియు తాలూకా యువత కన్వీనర్ శ్రీధర్ వర్మ, కో కన్వీనర్ మంగ అశోక్, యువత కార్యవర్గం సభ్యులు ప్రశాంత్,గుడాల గిరిబాబు, మంగ మధు,శీలం శ్రీను, ఫిషరింగ్ అడక్ కమిటీ సభ్యులు బైరమణి సతీష్, పూల కుమార్, అజయ్ వర్మ మరియు విట్యాల శ్రీకాంత్, అయ్యవారి పల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్12) తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## బీజేపీలోనే కొనసాగుతానన్న శనిగారపు శ్రావణ్ నిర్ణయం



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 12 2024 (వాయిస్ టుడే) : ఇటీవలే బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసిన బెల్లంపల్లి మాజీ ప్రధాన కార్యదర్శి శనిగారపు శ్రావణ్ యొక్క రాజీనామాను పార్టీ జిల్లా అధిష్టానం ఆమోదించడం లేదని జిల్లా అధ్యక్షులు వేరెబెల్లి రఘునాథ్ తెలియచేశారు. పార్టీ లలో చిన్న చిన్న మనస్పర్థలు సహజం అవన్నీ పక్కన పెట్టి బీజేపీ పార్టీ కోసం కృషి చెయ్యాలని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం లో రాబోతున్న పార్లమెంట్ ఎలక్షన్స్ లో బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయ్యలని పార్టీ లో ఎలాంటి ఒడుదొడుగులు వున్న జిల్లా అధిష్టానానికి తెలియచెయ్యలని సూచించారు. ఈ సందర్భంగా శనిగారపు శ్రావణ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రోత్సాహంతో బీజేపీ పార్టీ లోనే కొనసాగుతానని పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్ : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ ఏప్రిల్ 12 వాయిస్ టుడే ప్రతినిధి: ఈద్ మిలాప్ మత సామరస్యానికి ప్రతీకని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మఖ్తల్ పట్టణంలోని రాయిచూరు రోడ్ లో ఉన్న మదర్సా ఫైజుల్ ఉలూమ్ లో ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అన్నిమతాలకు చెందిన వ్యక్తుల మధ్య సోదరభావాన్ని, మతసామరస్యాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మతాలు, కులాలు వేరైనా తామంతా ఒక్కటేనని , మానవత్వం, మత సామరస్యం, సోదరభావాన్ని పెంచేలా కుల, మతాల కతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మదర్సా ఫైజుల్ ఉలూమ్ ప్రధాన అధ్యక్షులు మౌలానా అలీం కౌసర్, ప్రెసిడెంట్ నాసిర్ బిన్ ఉమర్ చావూస్, సెక్రటరీ ఇబ్రహీం, రావూఫ్, హాజీ ఇబ్రహీం, శాలం చావూస్, శంషుద్దీన్, బాబూ భాయ్, బక్తావర్, అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, శాలం బిన్ ఉమర్, రహీం పటేల్, మహమూద్, అన్వర్ హుస్సేన్, బాసిత్ చావూస్, ఇమామ్ తబీబ్, మనం ,సాధిక్, అస్మద్దీన్ , బిలాల్ ఉర్ రెహమాన్, జంషీర్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్లూరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కులాలుగా వేరైనా మనుషులుగా మనమందరం ఒకటే: షేక్ ముక్తార్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 12 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తి లో కండె సుమన్ స్వామి ఇంట్లో జరిగిన హనుమాన్ దీక్షకు కులాలకు అతీతంగా కులాలుగా మనం వేరైనా మనుషులుగా మనమందరం ఒకటే అని చాటి చెప్పి ఈరోజు హనుమాన్ భక్తులతో దీక్షలో పాల్గొని వారికి భోజనం వడ్డించిన గౌస్ ఏ ఆజం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఖాద్రి, కోశాధికారి షేక్ సాబీర్, రఫీ, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, చించోడు అభిమన్యు రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 12: జడ్చర్ల/రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీ, సోంలనాయక్ తండాలో కొడావత్ హన్యనాయక్ కుమారుడు రమేష్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం రాజాపూర్ మండల్ నర్సంపల్లితండాలో కేతవత్ సుక్యా నాయక్ కూతురు పద్మ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి డా"సి. లక్ష్మారెడ్డి , బిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, ఈ సందర్భంగా అభిమాని యువసేన సభ్యులు మరియు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపడుతున్న "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా సత్ఫలితాలు





**నిషేధిత సిపిఐ మావోయిస్ట్ దళ సభ్యుల కుటుంబాలకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా పోలీసులు**

**జిల్లా పోలీసులు మరియు 14%bn, 81bn సిఆర్పిఎఫ్ మరియు సి ఆర్ పి ఎఫ్ దక్షిణ మండల రేంజ్ ఫీల్డ్ టీం సమక్షంలో నలుగురు మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు**

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్12)

శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం,స్వార్ధ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకొని అభివృద్ధి నిరోధకులుగా మావోయిస్టులు వ్యవహరిస్తున్నారని అన్నారు. చిన్న చిన్న సమస్యలు,కారణాల వలన కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియక మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలామంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. వారందరూ తిరిగి జనజీవన ప్రవంతిలో కలవడానికి పోలీసు వారు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా నుండి నిషేధిత సిపిఐ పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వం నుంచి వారికి అందే అన్ని రకాల ప్రతిఫలాలను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగుబాటు

1). చర్ల మండలం బూరుగుపాడుకి చెందిన వంజం దేవా, 2). కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన కాంపెల్లి రాజ్ కుమార్ఏరంజిత్, 3). చతిస్గడ్ సుకుమా జిల్లాకు, జేగురుగొండ మండలం తిమ్మాపూర్ కు చెందిన సోడి గంగాఏఅశోక్ మరియు 4). సుకుమా జిల్లా డోకుపాడు గ్రామానికి చెందిన కల్మ దేవే లు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక ఈరోజు పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు.

గతంలో పోలీసులు ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు రివార్డుల అందజేత

ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన దళసభ్యులైన

1. మడివి కృష్ణ, ఎర్రం పాడు గ్రామం, చర్ల మండలం (04లక్షలు)

2. పూణే ఆడమయ్య,అడవి రామవరం గ్రామం గుండాల మండలం (లక్ష రూపాయలు)

3. వెట్టి బీమా,పెంటపాడు గ్రామం,చింతగుప్ప,సుకుమా జిల్లా నకు లక్ష రూపాయల నగదును జిల్లా ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.

**చర్ల పోలీస్ స్టేషన్లో కమాండ్ కంట్రోల్‌ను ప్రారభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

మేము సైతం కార్యక్రమంలో భాగంగా చర్ల మండలంలోని వ్యాపారస్తులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు గాను సుమారుగా చర్ల పోలీసు వారికి రూ. 9,50,000/- అందజేశారు. నేరాల నియంత్రణ కొరకు చర్ల మండలంలో మొత్తం 54 సీసి కెమెరాలను ఏర్పాటు చేసి చర్ల పోలీస్ స్టేషన్లో వీటికి సంబంధించిన కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడమైనది. ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ఈ కమాన్ కంట్రోల్ ను ప్రారభించారు. నేరాల నియంత్రణలో భాగంగా తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో పాత్ర వహించిన చర్ల మండల వ్యాపారస్తులకు,ప్రజలకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, సి ఆర్ పి ఎఫ్ 51bn అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్,141bn సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్ ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,రమేష్, అశోక్ రెడ్డి,ముత్యం రమేష్ మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు కఠిన చర్యలు తీసుకోవాలని వినతి



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 12బీ నిర్మల్ జిల్లా లోని టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ అనిల్ కు బడుగు బలహీన వర్గాల సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది ఫేస్బుక్లో ఆర్య పుత్ర అనే ఐడి ఉపయోగించి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు పోస్ట్ చేసినటువంటి వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని తెలిపారు రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్ అని అలాంటి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే. సహించేది లేదని అన్నారు అంబేద్కర్ పై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తులు ఎవరైనా ఎక్కడున్నా వదిలిపెట్టమని వెంటనే ఈ ఐడి కలిగిన వ్యక్తిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.



## బిజెపి టిఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దు

### ఎమ్మెల్యే సమక్షంలో భారీ చేరికలు

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 12: ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం లో హెచ్ కే జి ఎస్ ఫంక్షన్ హాల్ లో అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వెలుమ బుజ్జ మాట్లాడుతూ బిజెపి కుల మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. టిఆర్ఎస్ బిజెపి 2 ఒకే వర్గానికి చెందిన పార్టీలని ఆ పార్టీలకు ఓటేస్తే ఒరిగేదేమీ లేదని అన్నారు భారీ మెజార్టీతో అదిలాబాద్ జిల్లా ఎంపీ అభ్యర్థిగా సుగుణ ను గెలిపించాలని కోరారు ఎంపీ అభ్యర్థి సుగుణ సమక్షంలో ఎమ్మెల్యే సమక్షంలో. మాజీ సర్పంచులు ఎంపీటీసీలు డీసీసిబీ డైరెక్టర్లు కార్యకర్తలు చేరారు.

# మీ త్యాగం భారత విప్లవ తరాలకు వెలుగు బాటవుతుంది

**CPI (ML) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు కందగట్ల సురేందర్ ఉప్పెరబోయిన రాంమ్మూర్తి**




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్12) అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కా,,కానూరి తాత (కానూరి వెంకటేశ్వరరావు) 9వ వర్ధంతి, శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాట యోధుడు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మాజీ రాష్ట్ర కార్యదర్శి కా,,పైలా వాసుదేవరావు 14వ వర్ధంతుల సందర్భంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం గంగమ్మ కాలనీ క్రాంతి నగర్ లో కా,,కానూరి తాతా, కా,,పైలా వాసుదేవరావు ల వర్ధంతులను మడవి జోగ, దేవా అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.

వర్ధంతిల సంస్కరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు కందగట్ల సురేందర్ ఉప్పెరబోయిన రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ విప్లవ దిగ్విజయాలు భారత విప్లవోద్యమ వేగుచుక్కలు ఏప్రిల్ నెలలో అమరులయ్యారు. తాత గారు 2015 ఏప్రిల్ 10వ తారీఖున అమరుడై 9వ వర్ధంతి, కామ్రేడ్ పైలా గారి14వ, వర్ధంతులను స్మరిస్తూ ఈరోజు కామ్రేడ్స్ పైలా గారు కానూరి వెంకటేశ్వరరావు తాత గారు తమ జీవితాన్ని విప్లవోద్యమం కోసం త్యాగం చేసిన విప్లవ యోధులు మహోన్నతమైన నాయకులని భారత విప్లవ ఉద్యమ చరిత్ర చిత్రపటంలో చిరస్మరణీయులుగా నిలిచి ఉంటారని అన్నారు. కల కల కోసం కాదని ప్రజల కోసమని తన గళంతో ఉప్పెన తుఫానులై మట్టి మనుషులను తన పాట ద్వారా మాట ద్వారా తట్టిలేపి కీకరణ్యంలో ఎర్రసైన్యాన్ని రగిలించిన విప్లవమూర్తులని కొనియాడారు.

అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థని కూకటి వేళ్ళతో పికిలించి భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా బాటలో ప్రయాణించినటువంటి విప్లవ నాయకులని ఎన్నో త్యాగాలు ఎన్నెన్నో త్యాగాలతో విప్లవ ప్రజా పోరాటాలని రగిలించిన గొప్ప నాయకులని అన్నారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తమ నమ్ముకున్న పోరాటాల కోసం పరితపించి అలుపెరగని ప్రజాపక్షపాతి ప్రజా ఉద్యమ విప్లవ నాయకులని అటువంటి నాయకుల పోరాట త్యాగాల పునాదులపై నిర్మించుకున్నటు వంటి విప్లవ ఉద్యమాన్ని కర్తవ్యాంగా భావిస్తూ విప్లవ పోరాటాలని పురోగమించే విధంగా కృషి చేయాలని గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతులను నిర్వహించాలని పిలుపునిచ్చారు. దళారి నిరంకుశ పాలక ప్రభుత్వాలు తమ గుత్తాధిపత్యం కోసం ఎన్నికలను పావుగా ఉపయోగిస్తూ తమ స్వప్రయోజనాలు స్వార్థపర రాజకీయాలతో ప్రజల్ని వంచించి మోసం చేయడం కోసం బిజెపి మతోన్మాద ప్రభుత్వం హిందూ పాసిజం పేరిట తీసుకొస్తున్న ఎన్నికల ఎజెండాను సెంటిమెంట్లను ప్రజలు తిరస్కరించాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ కార్పొరేట్ పెట్టుబడుదారులకు ఊడీగం చేస్తూ వారి పాద సేవకు అంకితమై దేశాన్ని పెట్టుబడుదారి కబంధ హస్తాల కింద దిగజారుస్తున్నటువంటి నిరంకుశ నియంత ప్రభుత్వాన్ని ప్రజలు రానున్న కాలంలో తిరస్కరించి చరిత్ర చెత్తబుట్టలో విసిరివేయాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. అమర వీరులు కలలుగన్నా ప్రజారాజ్యం నూతన ప్రజాస్వామిక దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథా లో ప్రయాణించినప్పుడు మాత్రమే అమరవీరుల నిజమైన వారసులుగా నిలుస్తామని వారి ఆశయ సాధనకు అందరూ కంకణ బద్ధులవ్వై వారి వర్ధంతులను గ్రామ గ్రామాన జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు భూక్య కిషాన్ ఈదునూరి సంజీవ్ రావు, ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి మలుగూరి సుగుణ, ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా నాయకులు బానోత్ రాజేష్. ఏ ఐ కె ఎమ్ ఎస్ మండల నాయకులు మడవి దేవా సుక్క రమేష్ మొయ్య దేవి సులోచన ఆడమ లక్ష్మి నాగయ్య లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు దక్కని గౌరవం

### కష్టకాలంలో పార్టీ వెంటే ఉన్నాం

### వలస వచ్చిన వారికే పెద్దపీట

### పట్టణ మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని నమ్ముకుని పని చేసిన వారికీ కాకుండా పార్టీ అధికారం లోకి రాగానే సీనియర్ నాయకులకు విస్మరించి వలస వచ్చిన వారికి పలుకుబడి ఉన్నవారికి పెద్ద పీట వేస్తున్నారని కాంగ్రెస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్(లాడెన్) అన్నారు. శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీలో బీజేపీ కార్యకర్తల చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముందు నిరసన తెలిపారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పనిచేసే వారికి కాకుండా, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన నాయకులు ప్రస్తుత అధికార పార్టీలో చేరగానే వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ అధ్యక్షుడైన నన్ను పట్టణంలో జరిగిన పార్టీ కార్యక్రమలలో ప్రోటోకాల్ ప్రకారం స్టేజిపై ఆహ్వానించలేదని, కనీసం సీనియర్ అనే గౌరవం లేకుండా అవమానించారని ఇకనైనా పార్టీని సీనియర్ నాయకులను అందరినీ కలుపుకొని వెళ్తే పార్టీ ఇంకా పటిష్టంగా తయారవుతుందని కష్టకాలంలో పార్టీ వెంటే ఉన్నవారికి సముచిత స్థానం కల్పించాలని దయచేసి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈ విషయమై దృష్టి పెట్టాలని కష్టపడ్డ కార్యకర్తలను కాపాడుకోవాలని అన్నారు.



## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 12 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కన్నాల గ్రామం ఆర్ పి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంటు ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా లేకపోయినా ఈసారి ఎమ్మెల్యే వినోద్ ని భారీ మెజారిటీతో గెలిపించిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు, అలాగే ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని ఇంకా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు, బెల్లంపల్లికి నేరుగా గోదావరి నీటి పైప్లైన్ ద్వారా త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి,డి ఎం ఎఫ్ టి ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కలిస్తామని 140 కోట్ల మందిని మోసం చేసిన మోడీని ఓడించాలని, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాహుల్ గాంధీ ను ప్రధాని చేయాలని అప్పుడే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి అని తెలిపారు.

మోడీ ప్రభుత్వం దేశంలోని రైతులకు, గిట్టుబాటు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. అమెరికాలో చదువుకొన్న విద్యావంతుడు గడ్డం వంశీకృష్ణ స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని, రాజకీయ రంగంలో చేరి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు మరిన్ని కల్పిస్తాడని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జూన్ 6 తేది నుంచి ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇంటి నిర్మాణం, స్థలాలు పంపిణీ చేస్తామని, బెల్లంపల్లి లో ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని, బెల్లంపల్లి కి గోదావరి నీరు సరఫరా చేస్తామనిఅన్నారు.



## బహుజన సమాజ్ పార్టీ పట్టణ ఇంచార్జ్ నియామకం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 2024 (వాయిస్ టుడే) : బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల పట్టణ ఇంచార్జ్ గా చంద్రగిరి శంకర్ ను నియమించినట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్నంది రమేష్ చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులుగా నరేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి శంకర్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీని బలోపేతం చేస్తానని, మహనీయుల ఆశయాల కోసం పని చేస్తానని ఆయన తెలిపారు. బీఎస్పి పెద్దపల్లి పార్లమెంట్ ఇన్చార్జి కాదాసి రవీందర్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుగుట రాజ్ కుమార్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం వద్ద పదిన్నర క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న మిరుదొడ్డి పోలీసులు




దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) ఏప్రిల్ 12 అక్రమంగా పిడిఎస్ రైస్ తర్రిస్తే ఎక్కడ చర్యలు తీసుకుంటామని మిరుదొడ్డి ఎస్సై పరశురాములు హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా మిడిదొడ్డి మండలం ధర్మారం వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో వేకిల్ చెకింగ్ లో భాగంగా 10:30 క్వింటాళ్ల క్వింటాళ్ల రేషన్ బియ్యం ను పట్టుకున్నట్లు మిరుదొడ్డి పోలీసులు తెలిపారు దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పర్వతం అనునతడు AP24X2551 అనే తన ఆటోలో 10:30 కుంటల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు ఈ క్రమంలో మిడిదొడ్డి పోలీసులు పట్టుకున్నట్లు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

### గ్రామాలలో బియ్యం కొంటున్న ముఠా

### అనర్హులకు రేషన్ కార్డులు

### లక్షలాదిమంది అర్హులు ఎదురుచూపు



రేషన్ బియ్యంతో పట్టుబడ్డ ఆటో

రాయికల్(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి, రేషన్ షాపు ల మరియు అంగన్ వాడి కేంద్రాల నుండి అక్రమంగా బియ్యం తరలిపోతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమార్కుల ఇష్టం రాజ్యంగా ఈ దందా నడుస్తుంది, కాగ గ్రామాలలో కొందరు రేషన్ బియ్యం మాఫియా గా ఏర్పడి రేషన్ బియ్యాన్ని అతి తక్కువ ధరకు రేషన్ కార్డు వినియోగదారుల నుండి కొనుగోలు చేసి వాటిని రైస్ మిల్ కు తరలించి బిపిటి బాస్మతి సైజులో గిర్ని పట్టి అట్టి బియ్యాన్ని ఆకర్షణీయమైన సంచులలో ప్యాక్ చేయించి బ్రాండెడ్ బియ్యం అని నమ్మించి అత్యధిక ధరకు విక్రయిస్తు వినియోగదారులను మోసం చేస్తున్నారు.

### గ్రామాలలో రేషన్ బియ్యం కొంటున్న ముఠా

కొందరు వ్యక్తులు గ్రామాలలో తిరుగుతూ రేషన్ బియ్యం కోనుగోలు చేస్తున్నారు వీరిని అనేక సార్లు పోలీసులు,అధికారులు పట్టుకున్న వారి తీరు మాత్రం మారడం లేదు,ఇలాంటి బియ్యం పట్టే రైస్ మిల్లులను గుర్తించి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటి వరకు తనిఖీ చేసిన సందర్భాలు లేవు

### అనర్హులకు రేషన్ కార్డులు

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 65% శాతం రేషన్ కార్డులు అనర్హులకే ఉన్నాయి వారిలో ధనవంతులు, వ్యాపారవేత్తలు ప్రభుత్వ ఉద్యోగులు,అత్యధిక భూములు ఉన్న భూస్వాములు,ధనవంతులైన రాజకీయ నాయకుల కుటుంబ లకు కార్డులు ఉండడం వలన వారికి అవసరం లేకున్న రేషన్ బియ్యం తీసుకుంటూ అట్టి రైస్ ను అతి తక్కువ ధరకు విక్రయించి పేదలకు దక్కావల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమ మార్గం పట్టిస్తున్నారు

### ప్రభుత్వం వాళ్ల రేషన్ కార్డులు రద్దు చేయ్యాలి

ప్రభుత్వం వేగవంతంగా అనర్హులైన కుటుంబాలకు ఉన్న రేషన్ కార్డులను ఇంటింటికి తిరిగి సర్వే చేసి తొలగించాలి, దాంతో అత్యధిక మంది దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద, నిరుపేద ప్రజలకు రేషన్ కార్డు అందుతుంది. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్న లక్షలాదిమంది అర్జిదారులకు తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేసి వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చేయాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 12) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వృత్తిదాల యూనియన్ – టీవి వి వి యు ఆధ్వర్యంలో అసంఘటితరంగా కార్మికుల సామాజిక భద్రత సంబంధించి ఐదు ప్రధాన డిమాండ్లను చట్టబద్ధంగా అమలు చేయాలని 20 రాష్ట్రాల్లో నేషనల్ అలయన్స్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ ఎన్ ఎ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్మికుల ప్రచార చైతన్య కార్యక్రమం ద్వారా ఐదు ప్రధాన డిమాండ్లు 1. మేము కార్మికులమే మమ్మల్ని గుర్తించాలి 2. గర్భవతులకు ప్రసూతి ప్రయోజనం 50.వేల రూపాయలు ఇవ్వాలి

3. ఐదు ప్రధాన వైద్య ప్రయోజనాలతో మమ్మల్ని ఈఎస్ఐ లింకు చేయాలి
4. ఫైనాన్షియల్ నెలకు 5.000 రూపాయలు ఇవ్వాలి,
5. ఆరోగ్య వైఖ్యాల్యానికి మరణానికి నష్టపరిహారం కనీసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలి

పై డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేయడానికి అపాయిమెంట్ కోసం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వారిద్వారా అపాయిమెంట్ గూర్చి కలవడం జరిగినది ఎమ్మెల్యే స్పందిస్తూ ఏప్రిల్ 19వ తేదీన ప్రజా సంఘాల ప్రతినిధులతో ఒక 20 నిమిషాలు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మట్టగల్ల వెంకటయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , బి నాగన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి , సాయిలు యాదయ్య , శ్రీనివాసులు నర్సింలు మొదలగువారు పాల్గొన్నారు.

## కన్న తండ్రిని హతమార్చిన కొడుకు



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 12 వాయిస్ టుడే: భామండ్లపల్లి రాయ మల్లు అనే వ్యక్తి హత్య కేసులో నిండితుడిని పోలీసులు అరెస్టు చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక అల్లూరి సీతారామరాజు నగర్ లో కుటుంబ తగాదాలతో గురువారం రాత్రి కన్నతండ్రిని కుమారుడు హతమార్చాడు. సింగరేణి లో పనిచేసే పదవి విరమణ పొందిన భామండ్లపల్లి రాయమల్లును కుమారుడు రాకేష్ రోకలిబండతో మోదీ హత్య చేశాడు. మృతుడు రాయమల్లుకు ఇద్దరు భార్యలు పెద్ద భార్య మొండమ్మ తన ముగ్గురు పిల్లలతో కలిసి గుడి పేటలో నివాసం ఉంటుంది. చిన్న భార్య రాజేశ్వరి కొడుకు రాకేష్ కోడలు అంజలితో కలిసి మృతుడు రాయమల్లు అల్లూరి సీతారామరాజు నగర్ లో నివాసం ఉంటున్నాడు. మృతుడు మద్యానికి బానిసై ఎప్పుడు ఇంట్లో వాళ్ళతో గొడవ పడుతూ ఉండేవాడు. ఈ గొడవల కారణంగానే పెద్ద భార్య మృతునికి దూరంగా ఉంటుంది.తరచూ కొడుకు రాకేష్ కోడలు అంజలితో గొడవ పడుతుండేవాడు. ఈ గొడవల వలన రాకేష్ కు కోపం వచ్చి ఎప్పటికైనా తండ్రిని చంపాలని నిర్ణయించుకొని సమయం కోసం ఎదురుచూస్తూ ఉండగా రాకేష్ యొక్క సెల్ ఫోన్ పోయినందున మృతుని యొక్క సెల్ ఫోన్ వాడుతున్నాడు. ఇదే క్రమంలో గురువారం రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో మృతుడు రాయమల్లు తన కొడుకు రాకేష్ తో నా ఫోన్ ఎందుకు వాడుతున్నావంటూ గొడవపడి రాకేష్ ని కొట్టడం వల్ల కోపంతో రోకలి దుడ్డుతో మృతుడిని తలపై బలంగా కొట్టడంతో రాయమల్లు తల పగిలింది. వెంటనే రాకేష్ అక్కడినుండి పారిపోయాడు. మృతుడిని భార్య రాజేశ్వరి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాయ మల్లు మృతి చెందాడు, వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. నిందితుడిని అంగడి బజార్ వద్ద పట్టుకొని అరెస్టు చేసి మృతుడు రాయమల్లుని చంపడానికి వాడిన రోకలి దుడ్డును రక్తం అంటిన రాకేష్ బట్టలను స్వాధీనపరుచుకున్నారు. ఈ కేసుని మందమర్రి సి.ఐ శశిధర్ రెడ్డి, ఆర్కెపి ఎస్సై రాజశేఖర్ నిందితుడిని 24 గంటల్లో పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది.





## హబ్సిపూర్ వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న 83,000 నగదు పట్టుకున్న పోలీసులు FST బృందం

దుబ్బాక( వాయిస్ టుడే ప్రతినిధి )ఏప్రిల్ 12 ఎన్నికల నిబంధన ప్రకారం ప్రయాణికులు 50 వేల రూపాయల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లరాదని ఫ్లైన్స్ కార్డ్ ఇంచార్జి మోహన్ ఎస్సై గంగరాజు సూచించారు తనిఖీలు భాగంగా శుక్రవారం 8 గంటల ప్రాంతంలో దుబ్బాక మండలం హబ్సిపూర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు FST బృందం కలిసి వాహనాలను ఈ తనిఖీ చేశారు గ్రామానికి చెందిన హరీష్ వద్ద ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన పత్రాలు లేకుండా ఉన్న 83 వేల రూపాయల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో FST బృందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 12 (వాయిస్ టుడే) రామకృష్ణాపూర్ పట్టణంలోని బిజెపి పార్టీకి చెందినా బీసీ సెల్ అధ్యక్షులు వీరమల్ల రాజయ్య (పాల రాజు) ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు ప్రసాద్,రెల్లి కులస్తులు,పాడి రైతు సంఘం నాయకులు 100 మంది చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. వీరికి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు పాడి రైతులు పెంట రమేష్ ,అంకతి రాయమల్లు, ఇందూరి శంకర్, రెల్లి సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు అప్పారావు, బి జే పి యూత్ అధ్యక్షులు సాటపురి శివ తదితర నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్ (లాడెన్),యూత్ పట్టణ అధ్యక్షులు మోకనపల్లి రామకృష్ణా,సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ , గోపతి భానేష్ , ఉప్పులపు సురేష్ ,పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, మహిళ నాయకురాలు దీపా, కమల,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం లో ఏ గ్రామానికి వెళ్లిన రోడ్డుపై వడ్ల కుప్పలే.. ఇబ్బంది పడుతున్న వాహనదారులు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి )ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లపై వడ్లను ఆరబెట్టడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు గతంలో ఇలాగే రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వలన వడ్ల కుప్పలను ఢీకొని ప్రాణాలను కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అయినా రైతులు మాత్రం ఇంకా రోడ్లపైనే రైతులు ధాన్యం ఆరబెట్టడం గమనహం ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి రైతులకు పొలాల వద్దనే దాన్యమును ఆరబెట్టడం తగిన చర్యలు తీసుకోవలని వాహనదారులు కోరుతున్నారు రాత్రి వేళలో కొత్త రూట్లల్లో ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా భయాందోళన కారణంగా ఉంటుందంటున్నారు.



## బిజెపి అభ్యర్థిని గెలిపించాలని గ్రామ గ్రామాన ప్రచారం

అశ్వాపురం, ఏప్రిల్ 12:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని కొమ్ముగూడెం, ఆనందపురం, భీమవరం, రామవరం, తుమ్మలచెరువు, సీతారాంపురం, గొందిగూడెం, మావిలవాయి, మొండికుంట, అశ్వాపురం గ్రామాలలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ డిజిటల్ ప్రచార రథం గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం ప్రవేశం పెట్టినటువంటి పథకాలను వివరిస్తూ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ నాయకులు పోడియం బాలరాజు, అశ్వాపురం మండల ఇంచార్జ్ కల్లూరి రామారావు , సుధాకర్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ యువమోర్చా నియోజకవర్గం కన్వీనర్ కల్లూరి నరసింహారావు బిజెపి మండల కార్యదర్శి కోలా భాస్కర్, మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డిపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న 80 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి )ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని 80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా సిద్దిపేట టాస్కోర్స్ అండ్ రాయపోల్ పోలీసులు పట్టుకున్నారు మినీ అశోక్ లిల్యాండ్ ,టాటాఐసి ని ,నెంబర్ లేని వాహనం అదేవిధంగా వాహనం టాటాఐ సి వాహనాల మొత్తం 80 క్వింటాల బియ్యాన్ని తీసుకెళ్తుండగా గురువారం సాయంత్రం అంకిరెడ్డిపల్లి గ్రామ శివారులో రెండు వాహనాలను అదేవిధంగా వడ్డేపలే గ్రామ శివారులో ఒక వాహనాన్ని చాక చక్యంగా పోలీసులు పట్టుకున్నారు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .



## కామారెడ్డి జిల్లాలో కల్లు దుకాణాలపై దాడి మానవ నిషేధ పదార్థాలు స్వాధీనం...



కామారెడ్డి బ్యూరో ఏప్రిల్ 12 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలో నిషేధిత మత్తు పదార్థములు కలిగి వుండి వాటి ద్వారా ప్రజల ప్రాణాలకు హాని కలుగ జేస్తున్న ఇద్దరు నీ అరెస్టు అరెస్టు చేసినట్లు బాన్సువాడ డిఎస్పి తెలిపారు. శుక్రవారం 12.04.2024 న విశ్వసనీయ సమాచారం మేరకు బిచ్కుంద ఎస్సై మరియు సిబ్బందితో కలిసి పెద్ద దేవాడ గ్రామానికి వెళ్లి అక్కడ ముత్యాలవార్ గంగ గౌడ్ / సతీష్ గౌడ్ %వా/శీ% దేవా గౌడ్, వయస్సు: 38 సంవత్సరాలు, %వాఎఎ%: వ్యాపారం, కులం:లింగాయత్, బిచ్కుంద మండలం పెద్ద దేవాడ గ్రామనికి చెందిన కల్లు కాంపౌండ్ లో తనిఖీ చేయగా 240 గ్రాముల ఆల్ఫ్రజోలం మిక్స్ పౌడర్ దొరికిందనీ, పిట్లం ఎస్సై సిబ్బందితో కలిసి బొల్లపల్లి గ్రామానికి వెళ్లి బైరి హన్మగౌడ్ %వా/శీ% బలగౌడ్ వయస్సు: 45 సంవత్సరాలు, %వాఎఎ%: వ్యాపారం, కులం: గౌడ్, అతని కల్లు కాంపౌండ్ లో తనిఖీ చేయగా 10 గ్రాముల ఆల్ఫ్రజోలం మరియు 33 గ్రాముల గంజాయి దొరికింది హన్మగౌడ్ విచారించగ మా బంధువు దగ్గర ఆల్ఫ్రజోలం తీసుకున్నానని అతను మంబోజి గ్రామానికి చెందిన వ్యక్తి అని చప్పగా మెదక్ జిల్లా లోని మంబోజి గ్రామానికి వెళ్లి గౌండ్ల శివకుమార్ %వా/శీ% గౌండ్ల అంజయ్య, వయస్సు: 37 సంవత్సరాలు, కులం: గౌడ్స్, OCC: టాడీ వ్యాపారం తనిఖీ చేయగా 23 గ్రాముల ఆల్ఫ్రజోలం దొరికిందనీ, నిషేదిత ఆల్ఫ్రజోలం మిక్స్ పౌడర్ గంజాయి ద్వారా ప్రజల ప్రాణాలకు హాని కలుగ జేస్తున్న ముత్యాలవార్ గంగ గౌడ్ , సతీష్ గౌడ్ S/o దేవా గౌడ్, బైరి హన్మగౌడ్ S/o బలగౌడ్ గౌండ్ల శివకుమార్ S/o గౌండ్ల అంజయ్య ను అరెస్ట్ చేయడం జరిగింది. ఇట్టి కేసులలో ఒక బైకును, మూడు మొబైల్ ఫోన్లను, ఒక వేయింగ్ మిషన్ లను స్వాధీన పరచుకున్నారు. ఈ సందర్భంలో డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇకపై ఎవరైన ఇలాంటి ప్రజల ప్రాణాలకు హాని కలిగించే దానితో కలుషిత కల్లును తయారు చేసిన మరియు నీషేదిత మత్తు పదార్థాలు మరియు గంజాయి సరఫరాచేసిన, అమ్మిన, కొన్న, వాడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని సత్యానారాయణ డిఎస్పి అన్నారు కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడి పట్టుకున్న బిచ్కుంద,పిట్లం ఎస్సైలను, సిఐలు బిచ్కుంద, బాన్స్ వాడ రూరల్ టాస్క్ ఫోరు. పోస్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, బిచ్కుంద, పిట్లం టాస్క్ ఫోరస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సింధు శర్మ, అభినందించడం జరిగిందిఅని తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థినీ భారీ మెజార్టీతో గెలిపించాలి

### కార్యకర్తలే ఎంపీ అభ్యర్థిగా పని చేయాలి మాజీ మంత్రి కేటీఆర్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్12(వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలం బొంగుళూర్ గేట్ సమీపంలోని ప్రమిద గార్డెన్స్ లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , జిల్లా అద్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామా మల్లేశ్.

కేటీఆర్ మాట్లాడుతు.. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన వ్యక్తికి, కేసీఆర్ ఎంపి అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి విజయం సాధించాలని అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్, జ్యోతిరావుపులే ఆశయాలకు అనుగుణగా వెయ్యికి పైగా గురుకులాలు తెచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందని, గురుకులాలలో ఒక్క విద్యార్థికి సంవత్సరానికి లక్ష ఇరవై వేల చొప్పున ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. వచ్చే తరానికి విద్య ఎంత అవసరమో తెలియజేశారు. బడుగు బలహీన వర్గాలకు అన్ని విదాలుగా ఆదుకున్నది అప్పటి ప్రభుత్వం. పేదల కోసం అనేక రకాల పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అనేక రకాల ప్రజలకు వేల కోట్లతో అభివృద్ధిలో ముందుకు నడిపించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. గత శాసనసభ ఎన్నికలలో బీసీలకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులను కేటాయించడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో బీసీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొంగరకలాన్ లో ఫాక్స్ కాన్ కంపెనీ తీసుకురావడంతో వేల కుటుంబాలకు ఉపాధి దొరికేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఫాక్స్ కాన్ కంపెనీ వేరే రాష్ట్రాలు తరలి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎంతో కష్ట పడి ఫాక్స్ కాన్ కంపేనిని రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని, కాని నేటి ప్రభుత్వం దాని విస్మరించింది. ఆ కంపెని వలన 25వేల మందికి ఉపాధి అవకాశాలను దొరికేవని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం వలన కంపెనీ వెనక్కి వెళుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీని తీసుకొస్తే, దానిని కూడా సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు. ఫార్మాసిటీనీ రద్దుచేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి దిగజారి మాట్లాడటం సరైనది పద్ధతి కాదని అన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని విస్మరించింది. రైతులను రొండు లక్షల ఋణ మాఫీ చేయాలి, మహిళలకు 2500 ఇవ్వాలి, వరికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాన్యుడిపై భారం మోపింది నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచ్చిందని గుర్తు చేశారు. పెట్రోల్ ధరలు మోడి హయంలో విపరీతంగా పెరిగాయి. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ మోడీ10సంవత్సరాల పాలనలో 1200 రూపాయలకు చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలంలోని ఏడు మండలాలను ఆంధ్రలో కలపడం జరిగిందన్నారు. బిజెపి రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తామంటే ఊరుకునే పరిస్థితి లేదని మరో ఉద్యమానికైనా సిద్ధమేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన బీసీ నాయకుడైన, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని మరోసారి కోరారు.

మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా రాష్ట్ర నాయకత్వం క్యామ మల్లేష్ ను నియమించడం జరిగిందని తెలిపారు. మన ప్రాంతం నుండి ఎంపీ అభ్యర్థిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కారణంగా మనం ఎంతో కష్టపడి గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందించాలని కోరారు.

పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను నియమించడం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమాలు చేసి, పోరాడి సాధించిన తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రజల కలను నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి చెందుతుందని తెలిపారు. గతంలో 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సరైన న్యాయం జరగకపోవడంతో, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి కారణంగా ఆయన సారాధ్యంలో కాంగ్రెస్ పార్టీని వీడి, టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది, అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నానని తెలిపారు. కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా నన్ను నియమించడం జరిగిందని మరోసారి కృతజ్ఞతలు తెలిపారు భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ నియోజకవర్గాలలోని నాయకులతో కలిసి తన గెలుపు కోసం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రశాంత్ కుమార్, రెడ్డి లక్ష్మారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ప్రచార రథయాత్ర

**మెదక్ ఎంపీ నీలం మధు కు పూలమాలలతో...**
**జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ నిరాజనాలు పలుకుతూ స్వాగతించారు...**

**ప్రజ్ఞాపూర్ హరిత హెూటల్ నుండి గజ్వేల్ శోభ గార్డెన్ వరకు**
**కార్యకర్తల భారీ బైకు ర్యాలీ..గా... ఘన స్వాగతం...**



ఉమ్మడి మెదక్‌బీ గజ్వేల్, ఏప్రిల్ 13 (వాయిస్ టుడే బ్యూరో ప్రతినిధి) హరిత హెూటల్ నుండి శోభా గార్డెన్ వరకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులతోపాటు యువజన నాయకులు కార్యకర్తలతో భారీ రాలిగా బయలుదేరుతూ.... ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీ అభ్యర్థి నీలం మధు కు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ఘన స్వాగతం పలికింది. కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం గజ్వేల్ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి కొండా సురేఖ, మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సరెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు...

శోభ గార్డెన్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ జై కాంగ్రెస్ జై కాంగ్రెస్ నిదాన నినాదాలు పలుకుతూ... మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు మనందరం అండగా నిలబడి వారిని గెలిపించుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ పునాది కార్యకర్తలు.. యువ నాయకులతో పాటు మనందరి బాధ్యత దీనిని ఎవ్వరు మర్చిపోకుండా అభ్యర్థి గెలుపు కోసం గుర్రాలగా పరిగెత్తడమే మన అంతిమ లక్ష్యమని తెలిపారు. తెలంగాణలో నా టార్గెట్ మంత్రి హరీష్ రావు అల్లుడు ఒకరిని తోటమాలికి ఇంకొకరు కేసీఆర్ మామ చింతమడకు పంపడం ఖాయమన్నారు. గజ్వేల్ కి రావడమే నా పని కార్యకర్తలు ఎవ్వరు అధైర్య పడకూడదు ఉమ్మడి మెదక్ జిల్లా నాకు కొత్తేమి కాదు... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోప్రజా క్షేత్రంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఉన్నది. పేద వర్గాల కోసం పుట్టినది కాంగ్రెస్ పార్టీ అన్ని పూర్వ వైభవంలో ఇందిరమ్మ రాజ్యమే మనందరి సంక్షేమ బాటగా మన ముందుకు నిలుస్తున్నది. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ... కార్యకర్తలు మాజీలు కాలేరు నాయకులే మాజీలు అవుతారు.. కార్యకర్తలే పార్టీకి మూల స్తంభం లాంటివారు. పదేళ్ల కాలం నుంచి కంటికి రెప్పలా పార్టీ కాపాడుతూనే ఉంది. కాబట్టి అందరం కష్టపడదాము. గజ్వేల్ నియోజకవర్గం లో ఒక్క సీటు తగ్గకుండా మన తడాకా ఏంటో ఓట్లతో చూపిద్దాం అన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ పేజీలు మారినా మన తలరాతలు మార్చలేడ ... కలెక్టర్ వెంకన్న రెడ్డి కేసిఆర్ బినామీ కాలు మొక్కే కలెక్టర్ కెసిఆర్ తొత్తు గా నడుచుకునేది... నిర్వాసితులను ఎంతోమంది అగం చేసిండు.. మనం కాళ్లు మొక్కే పరిస్థితులు మనం తెచ్చుకోకూడదు...కాంగ్రెస్ తోనే రాతను చక్కదిదుకునే అవకాశం మనందరిలో ఉన్నది ఇప్పుడు..అన్ని వర్గాలను అక్కున చేర్చుకునేది కాంగ్రెస్ తల్లి... దీవెన లాంటిది.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ తెలంగాణకు మళ్ళీ ఇంద్రమ్మ రాజ్యం తీసుకొద్దాం... అన్ని వర్గాల పేద ప్రజలకు కార్పొరేషన్ లు అభివృద్ధి సంక్షేమం పనులు సాధించుకోవాలంటే, ఇంద్రమ్మ ఇల్లు పథకాలు ఇంకా అనేక సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరువలో ముందుకు రావాలన్నా మెదక్ ఎంపీగా గెలిపించి ప్రజా అభివృద్ధిలో ముందుకు సాగుదాం.. పిలుపునిచ్చారు.

## కావాలని నాపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు

### మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి



అశ్వాపురం ,ఏప్రిల్ 12:(వాయిస్ టుడే) కావాలనే నాపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మొండికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారుమొండికుంట గ్రామ పంచాయతీపరిధిలో, సర్పంచ్ గా నా ఐదు సంవత్సరంలో పదవీకాలంలో నేను చేసినటువంటి అభివృద్ధిని చూసి ఓర్వలేక అభివృద్ధితో పోటీ పడలేక నాపై అసత్య ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తెర వెనుక ఉండి ప్రచారం చేస్తున్నారు. నా ఐదు సంవత్సరముల గ్రామపంచాయతీ పరిపాలనా కాలంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామపంచాయతీని రాబోయే తరాలకు అన్ని రకాలుగా ఉపయోగపడేటట్లుగా తీర్చిదిద్దానని తెలిపారు. గ్రామపంచాయతీ పరిపాలన అంటే వీధిలైట్లు మంచినీళ్లు ఇవ్వడం కాదు అని గ్రామ ప్రజల కనీస అవసర సౌకర్యాలు తెలుసుకొని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేశానని తెలిపారు. గ్రామపంచాయతీలో ప్రజల సౌకర్యార్థం శీతల శవపేటికను వైకుంఠ రథాన్ని దాతల సహకారంతో అందరికీ అందుబాటులో ఉంచాను అన్నారు. పంచాయతీ అభివృద్ధి దృష్ట్యా పరిపాలన సౌలభ్యం దృష్ట్యా గ్రామపంచాయతీకి ప్రభుత్వ స్థలం ఉండాలని గ్రామపంచాయతీలో నిర్మించినటువంటి పల్లె ప్రకృతి వనం బృహత్ పల్లె ప్రకృతి వనం క్రీడా ప్రాంగణం గ్రామపంచాయతీకి ల్యాండ్ బ్యాంక్ గా అందించానని తెలిపారు. అన్ని రకాలుగా గ్రామపంచాయతీ భవనాన్ని ఆధునికరించానని, వైకుంఠధామాన్ని అద్భుతంగా నిర్మించానని డంపింగ్ షెడ్డు నిర్మించానని తద్వారా గ్రామపంచాయతీకి కూడా తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ద్వారా ఆదాయం వస్తుందని గ్రామానికి నర్సరీ ఏర్పాటు చేశానని ఇవే కాకుండా గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు అన్ని రకాలుగా తీసుకువచ్చానని , గ్రామంలో ప్రజల చిరకాల కోరికగా ఉన్నటువంటి గుడిని కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.. గ్రామపంచాయతీ నిధులు చేసిన పనులకే చెల్లించామని ప్రతిదానికి ఎంబి రికార్డు ఆడిట్ రిపోర్టు, పంచాయతీ తీర్మానం లేకుండా ఏ కార్యక్రమం చేయలేదని తెలిపారు. కొంతమంది తెలిసి తెలియని అవగాహన లోపంతో విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. చేతనైతే అభివృద్ధిలో పోటీ పడండి కానీ ఇటువంటి దుష్ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, అంతేగాని కొంతమంది లాగా స్వార్థబుద్ధితో రాజకీయంలోకి రాలేదని తెలిపారు. ఇలాంటి అసత్య ప్రచారాలకు భయపడేది లేదని చివరి వరకు ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉంటానని ఆయన అన్నారు.